
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 08, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



పుంగనూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

## ఎన్నికల సంఘంపైనా

# వైసీపీ ఎదురుదాడి



- ఈసీపై అభాండాలు వేసిన సీఎం జగన్
- ఎన్నికలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం లేదన్న జగన్
- జగన్ వేదనతో చేసిన వీడియోలు వైరల్
- పులి ఏడవకూడదంటూ నెటిజన్ల వ్యంగ్యాస్త్రాలు
- జగన్‌ను అనుసరిస్తూ ఈసీపై దాడి పెంచిన మంత్రులు, నేతలు
- అధికారులను బదిలీ చేస్తే వారి మనోధైర్యం దెబ్బతింటుందట
- ఎన్నికల సంఘం పక్షపాతంతో పనిచేస్తోందట
- ఈసీ విశ్వసనీయత కోల్పోయిందట
- గతంలో డీజీపీ, ఏడీజీ, సీఎస్, ఎస్పీ, కలెక్టర్లపై ఫిర్యాదు చేసిన వైసీపీ
- వైసీపీ ఫిర్యాదు మేరకే సీఎస్, ఏడీజీ, ఎస్పీ, కలెక్టర్ల బదిలీలు
- అప్పుడు ఒప్పు అయితే.. ఇప్పుడు తప్పెలా అవుతుంది?
- వైసీపీ అభ్యర్థుల్లో విజయంపై కోల్పోతున్న విశ్వాసం
- ఇక డబ్బు ఖర్చు పెట్టినా వృధా అని అభ్యర్థుల నిర్ణయం?
- వైసీపీ కొంపముంచుతున్న జగన్ ఆవేదన

(మార్తి సుబ్రహ్మణ్యం)

"నాకయితే ఎన్నికలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం లేదు. ఎన్నికలనేవి బాగా జరుగుతాయన్న నమ్మకం రోజు రోజుకూ సన్నగిల్లుతా ఉంది. ఇష్టానుసారంగా అధికారులను కూడా మార్చేస్తా ఉన్నారు"

– ఇది వైనాట్ 175... సింహం సింగిల్‌గానే వస్తుందంటూ, చేతిని ఇచ్ఛాపురం నుంచి మాచర్ల వరకూ సాగదీస్తూ.. గొంతు వణికిపోతూ, వేదనాభరిత స్వరంతో.. ఏపీ బిడ్డ జగన్ చేసిన ప్రసంగం అంటే నమ్ముతారా? నమ్మితీరాలి మరి. ఎందుకంటే ఆ ప్రసంగం ఆయనదే కాబట్టి! అది ఇప్పుడు సోషల్‌మీడియాలో యమా వైరలవుతోంది కాబట్టి!!

ఎప్పుడూ గంభీరంగా, పెద్ద గొంతుతో దీర్ఘాలు తీస్తూ.. మళ్లీ మనమే వస్తున్నామంటూ పూర్తి ఆత్మస్థైర్యంతో మాట్లాడే వైసీపీ అధినేత జగన్.. తాజాగా చేసిన ప్రసంగంలో , ఎన్నికల ఫలితాలపై భయం, భవిష్యత్తుపై ఆందోళన, ఈసీ చర్యలతో వణికిపోతున్న వైఖరి కొట్టొచ్చినట్లు కనిపించింది. జగన్ ప్రసంగం దాదాపు వేదన చెందుతూ.. వణుకుతున్న స్వరంతో మాట్లాడటాన్ని, సోషల్‌మీడియా సైనికులు యమా ట్రోల్ చేస్తున్నారు. అవి ఇప్పుడు లక్షల సంఖ్యలో జనాల సెల్‌ఫోన్లకు చేరుతున్నాయి.

'పులి అన్నావ్.. సింహం అన్నావ్.. పులి ఏడవకూడదన్నా'.. 'సింహం సిక్కయిందేంటన్నా'.. 'వణికించాల్సిన పులి వణికి పోతుందేంటి?' 'పులివెందుల పులి అట్ల ఏడవకూడదన్నా'.. ట్వ'వెనాట్ 175 అన్నావే..

మిగతా.. 2లో



# ఓటమి భయంతో

# జగన్‌లో ఫ్రస్టేషన్

- అధికారం కోసం నాడు జగన్ ముద్దులు...నేడు గుద్దులు
- పెట్రోల్, డీజిల్, విద్యుల్ ఛార్జీలన్నీ బాదుడే బాదుడు
- సంపదంతా తన వద్దే ఉండాలనే భావనలో జగన్
- పెద్దిరెడ్డిని రాజకీయంగా భూ స్థాపితం చేసి కొవ్వు కరిగిస్తా
- జగన్ మద్యం దందాలో నీ వాటా ఎంత పెద్దిరెడ్డి.?
- అవినీతి సొమ్మును జూన్ 4 తర్వాత కక్కిస్తా.
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడతా...అండగా ఉంటా
- కుప్పం తో సమానంగా పుంగనూరును అభివృద్ధి చేస్తా
- ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యేగా చల్లా బాబును గెలిపించాలి
- పుంగనూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

పుంగనూరు,మహానాడు:

అధికారం కోసం జగన్ నాడు ముద్దులు పెట్టి...ముఖ్యమంత్రి అయ్యాక జనాన్ని పిడిగుద్దులు గుద్దుతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్ సీఎంగా బాధ్యతలు చేపట్టాక పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు అన్నీ బాదుడే బాదుడు అన్నారు. పుంగనూరు ప్రజాగళం మంగళవారం చంద్రబాబు ప్రసంగించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ...."మేం పొత్తు పెట్టుకుని వాస్తవాలు చెబుతున్నాం. కానీ గతంలో జగన్ చీకటి ఒప్పందం చేసు కున్నాడు. రాష్ట్రం కోసం

మిగతా.. 8లో



## ఇంత దిగజారిన ప్రధానిని

# ఎప్పుడూ చూడలేదు..?

- మోదీ సుద్దులు మేం వినాలా?
- బీజేపీ,టీడీపీ-జనసేన ముగ్గురూ తోడుదొంగలే
- కూటమి పసలేని ఆరోపణలకు ఈసీ వత్తాసా?!
- ముగ్గురూ తోడు దొంగలే
- ఆయనొచ్చి మాకు శుద్ధులు చెప్తాడా?
- ఇంత దిగజారిపోయి మాట్లాడే వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు
- పేదల కడుపుకొట్టే నిర్ణయాలా?
- కూటమికి ఎన్నికల సంఘం వత్తాసు
- ఏ ఫిర్యాదు చేసినా వెంటనే స్పందన!
- ఈసీ ఎందుకలా వ్యవహరిస్తోంది?
- కూటమి.. ఓ తోడు దొంగల కూటమి
- కూటమి స్క్రిప్ట్‌ను ప్రధాని చదివేస్తున్నారు
- ప్రధాని మాటలకు ఒక పవిత్రత ఉండాలి
- ప్రధాని మోదీపై మంత్రి బొత్స ఎదురుదాడి

విశాఖపట్నం,మహానాడు:

ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం, ఆ పార్టీ అధినేత చంద్రబాబుతో కలిసిన కూటమి ఆలోచనలు ఎంతో నీచంగా, దుర్మార్గంగా, మానవత్వం లేకుండా ఉన్నాయి. కూటమి ఫిర్యాదు చేస్తే తానా అంటే తందాన అన్నట్లు ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. ఎన్నికల నిబంధనలకు, రాజ్యాంగానికి మేము వ్యతిరేకం కాదు. కానీ వాస్తవాలను పరిశీలించాలి. అంతే కానీ.. వాళ్లు ఫిర్యాదు ఇస్తే.. దాని వల్ల సమాజానికి, వ్యక్తులకు, వ్యవస్థను నష్టమా అనేది ఆలోచించకుండా వాళ్ల చావులకు కారణం అవ్వడం భావ్యమా? గౌరవంగా మహిళలు బతకాలని ఇస్తున్న చేయూత కార్యక్రమాన్ని ఆపడానికి ఎవరిది బాధ్యత? వీటన్నిటి కూటమి బాధ్యత కాదా? ఎన్నికల కమిషన్ బాధ్యత కాదా? అందుకే నిన్న ముఖ్యమంత్రి గారు సజావుగా ఎన్నికలు

మిగతా.. 2లో



# కేసీఆర్ చరిత్ర హీనుడుగా మారిపోతాడు

- నమో అంటే నమ్మించి మోసం చేయడం
- వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్,మహానాడు:

ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కావు. వరంగల్ లాంటి చారిత్రాత్మక ప్రాంతం కేసీఆర్ హయాంలో మసకబారిపోయింది. కొండా సురేఖ అడిగిన గుడి, చర్చి, మసీదు కు జూన్ 30 లోపు న కోటి రూపాయల చొప్పున నిధులు మంజూరు చేస్తా. మే 9 నాటికి రైతు భరోసా పూర్తి చేస్తానని సవాల్ విసిరాను. రైతు భరోసా నిధులను అడ్డుకోవాలని ఈసీకి బీజేపీ , బీఆర్ఎస్ ఫిర్యాదు చేశాయి. ఎన్నికలు ముగిసిన తర్వాతే రైతు భరోసా నిధులు వేయాలని ఈసీ ఆదేశాలు ఇచ్చింది.

2018 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు నిధులు వేస్తే బీజేపీ ఎందుకు మాట్లాడలేదు? బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేసిన కుట్ర తెలంగాణ రైతులకు తెలుసు.ఎవరు అడ్డంకలు సృష్టించినా రైతులకు చేరాల్సిన నిధులు చేరుతాయి. రైతులు, నిరుద్యోగులు, ఆడబిడ్డల కోసం పదేళ్లలో బీఆర్ఎస్

మిగతా.. 2లో

- నన్ను గెలిపిస్తే ఇంట్లో కలవొచ్చు..
- కమలాపురం సభలో వై.ఎస్.షర్మిలారెడ్డి

కమలాపురం, మహానాడు:


ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కమలా పురం బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మి లారెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ కడప ఎంపీగా నన్ను గెలిపిస్తే ఇదే జిల్లాల్లో నా ఇంటికి వచ్చి కలవొచ్చు..అదే అవినాష్ రెడ్డిని గెలిపిస్తే జైలుకి వెళ్లి కలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. బాబాయిని చంపిన హంతకుడికి సీటు ఇచ్చారు. వివేకాకు మగ బిడ్డలు లేరు. జగన్ ను ఆయన కొడుకు అనుకున్నారు. అలాంటి వాడు హంతకులను కాపాడుతున్నాడు. ఈ మధ్య నా మేనమామ రవీంద్ర నాథ్‌రెడ్డి అంటున్నాడు...

మిగతా.. 2లో

## అవినాష్‌ను గెలిపిస్తే...

# జైలులో కలవాలి





# పవన్‌కు మెగా మద్దతు

హైదరాబాద్, మహానాడు:

ఏపీలో ఎన్నికలకు వారం రోజుల వ్యవధి కూడా లేదు. అన్ని పార్టీలు విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. కళ్లు బైర్లు కమ్మే ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రచారపర్వంలో దూసుకు పోతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీలు కూటమిగా పోటీ చేస్తున్నాయి.

మిగతా.. 2లో

## మా చివరి శ్వాస వరకు కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం



3లో

## ఏ మొహం పెట్టుకొని వరంగల్‌కు మోదీ వస్తున్నాడు?

3లో



## శిఖరమంత నాయకుడు... కొండంత అండగా...

3లో



## కుటుంబసభ్యులే నమ్మని జగన్‌ను 5 కోట్ల మంది ప్రజలెలా నమ్మాలి?



4లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 08, మే 2024

## ఎన్నికల సంఘంపైనా వైసీపీ ఎదురుదాడి

(మొదటిపేజీ తరువాయి..)
ఇప్పుడేందన్నా ఇట్లా మాట్లాడుతున్నావ్'.. అంటూ, జగన్ వణుకున్న స్వరంతో చేసిన ప్రసంగం వీడియో పెట్టి మరీ ట్రోలింగ్ చేస్తున్నారు.

ప్రత్యర్థులపై ఎదురుదాడినే అస్త్రంగా నమ్ముకున్న వైసీపీ.. యధాప్రకారం ఇప్పుడు ఎన్నికల సంఘంపైనా, ఎదురుదాడికి దిగడం చర్చనీయాంశమయింది. తనకు అనుకూలంగా వ్యవహరించే డీజీపీ, ఏడీజీ, ఐజీలు, ఎస్పీలు, కలెక్టర్లు, డీఎస్పీలపై వేటుతో వణికిపోతున్న వైసీపీ.. చివరి అస్త్రంగా ఎన్నికల సంఘంపై, ఎదురుదాడికి దిగడం రాజకీయ వర్గాలను విస్మయ పరుస్తోంది. ఆ సందర్భంలో ఎన్నికల సంఘం నిర్ణయాలపై మంత్రులు, ఎమ్మెల్సీలు, వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

ప్రధానంగా ఎన్నికల సమయంలో అధికారుల బదిలీలు, పథకాల నిలిపివేతపై జగన్ నుంచి ఎమ్మెల్సీల ఆక్రోశం-గావు కేకలే ప్రజలకు.. కొంత వింతగానూ, మరికొంత విడ్డూరంగానూ అనిపిస్తున్నాయి. అసలు వైసీపీ ఇంతకుముందు ఎప్పుడూ, అధికార పార్టీపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనట్లుగా ఉన్న, వారి వేదనాభరిత వ్యాఖ్యలు ప్రజలకు నవ్వు తెప్పిస్తున్నాయి.

గత ఎన్నికల ముందు.. అంటే టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికల్లో, వైసీపీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అండ్‌కో నాటి ప్రభుత్వంలోని ఐపిఎస్- ఐఏఎస్- డిఎస్పీలను ఎన్నికల విధుల నుంచి దూరంగా పెట్టాలని ఈసీకి ఫిర్యాదు చేశాయి. ప్రధానంగా నాటి సీఎస్ అనిల్‌చంద్ర పునేఠా, డీజీపీ , ఇంటలిజన్స్ ఏడీజీ ఏబీ వెంకటేశ్వరరావుతోపాటు మరికొందరు ఎస్పీ, కలెక్టర్లను మార్చాలని ఫిర్యాదు చేసింది. దానితో వారు ఫిర్యాదు చేసిన ఒక్కరోజులో ఇంటలిజన్స్ ఏడీజీ ఏబీ వెంకటేశ్వరరావును బదిలీ చేసి.. ఆయన స్థానంలో కుమార్ విశ్వజిత్‌ను, మూడురోజుల వ్యవధిలో సీఎస్ పునేఠాపై వేటు వేసి ఆయన స్థానంలో ఎల్వీ సుబ్రమణ్యంను సీఎస్‌గా నియమించింది.

గత ఎన్నికల సమయంలో తొలివేటు ఎస్పీగా ఉన్న అడ్డాల వెంకటరత్నంపై పడగా, ఆ తర్వాత రాహుల్‌దేవ్, కోయ ప్రవీణ్‌పై పడింది. వీరిలో వివాదరహితుడిగా ఉన్న ప్రవీణ్ బదిలీ, ప్రకాశం జిల్లా వైసీపీ నేతలను సైతం విస్మయపరిచింది. మధ్యలో ఏబీని బదిలీ చేశారు. ఇక చాలామంది డీఎస్పీలను బదిలీ చేశారు. ఇవన్నీ వైసీపీ ఫిర్యాదు ఫలితమేనన్న విషయం, ఆ పార్టీకి తెలియకపోయినా ప్రజలు మర్చిపోరని గుర్తుంచుకోకపోడమే వింత.

"వైసీపీ మర్చిపోయినంత మాత్రాన ప్రజలు మర్చిపోతారనుకుంటే అది భ్రమ. గురివిందగింజ సామెతలా వైసీపీ తాను పులుకడిగిన ముత్యంలా, అసలు త నకు ఫిర్యాదు చేయడమే తెలియదన్నట్లు, రక్తకన్నీరు నాగభూషణం మాదిరిగా నటిస్తే ఎలా? ఇంత సిగ్గుమాలినతనం మరొకటి ఉంటుందా? అప్పుడు వారిపై ఫిర్యాదు చేసినప్పుడు అధికారుల మనోస్థైర్యం దెబ్బతింటుందని ప్రతిపక్షంలో ఉన్న వైసీకి తెలియదా? అప్పుడు అధికారుల మనోస్థైర్యం దెబ్బతినలేదా? మరి ఇప్పుడు ఈసీ దానినే అనుసరించింది. అప్పుడు వైసీపీది ఒప్పయితే, ఇప్పటి ఈసీ నిర్ణయం కూడా ఒప్పేకదా" అని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు వ్యాఖ్యానించారు.

గతంలో విపక్షంగా ఉన్నప్పుడు తాను చేసింది ఒప్పని భావిస్తున్న వైసీపీ.. ఇప్పుడు అధికారంరలోకి వచ్చిన తర్వాత, విపక్షం కూడా తననే అనుసరిస్తుంటే మాత్రం దానిని తప్పనడమే వింత. ఈసీకి స్వతంత్ర ప్రతిపత్తి ఉంటుందని, ఈసీ ఆఫీసు ఎదుట సీఎంగా ఉన్న చంద్రబాబు ధర్నా చేయడం దారుణమని, గతంలో విపక్షంలో ఉన్న ఇదే వైసీపీ విమర్శించింది. ఇప్పుడు అధికారంలో ఉన్న అదే వైసీపీ.. స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న ఈసీని మాత్రం, బీజేపీ ఆడించే బొమ్మగా విమర్శించడమే ఆశ్చర్యం.

పార్టీ అధినేత జగన్ సైతం.. ఎన్నికలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకంలేదంటూ చేసిన వ్యాఖ్య, అటు వైసీపీ అభ్యర్థుల గుండెల్లో రాయి పడేలా చేసింది. స్వయంగా పార్టీ అధినేత-సీఎం అంతటివాడే.. తాము ఓడిపోతున్నామంటూ పరోక్షంగా ఆందోళనతో మాట్లాడితే, ఇక క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కాడి కిందపడేయడం ఖాయమన్నది వైసీపీ అభ్యర్థుల అసలు ఆందోళన.

జగన్ వ్యాఖ్యల ఫలితంగా.. 'ఇక ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టడం కూడా అనవసరం' అన్న ఆలోచన అభ్యర్థుల్లో మొదలయింది. "ఎలాగూ జగన్ సారే ఎన్నికలు సక్రమంగా జరిగేలా లేవని చెబుతుంటే, ఇక మేం అన్ని కోట్లు ఖర్చు పెట్టి పోరాడటం దండగ కదా? ఈ నాలుగురోజులు డబ్బు ఖర్చుపెట్టకుండా, జనాలకు దణ్ణం పెట్టుకుంటే పోతే సరిపోతుంద"న్న నిర్ణయానికి వైసీపీ అభ్యర్థులు వచ్చినట్లు తెలుస్తోంది.

అయితే తాజాగా ఎన్నికల సంఘంపై, వైసీపీ ఎదురుదాడికి పార్టీ అధినేత-సీఎం జగన్ ఆశీస్సులున్నాయన్నది సుస్పష్టం. చివరకు ప్రధాని మోదీపైనా మంత్రి బొత్స ఎదురుదాడి చేశారంటే.. దానికి జగన్ అనుమతి ఉందనేది సులభంగానే అర్ధమవుతుంది. మంత్రి బొత్స, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నిన్న మాజీ మంత్రి పేర్ని నాని తదితరులంతా, ఈసీ భుజంపై తుపాకి పెట్టి బీజేపీని గురిచూసి పేలుస్తున్న వైనమే కనిపిస్తోంది.

మొత్తంగా పార్టీ అధినేత జగన్.. ఎన్నికలు సక్రమంగా జరగవేమోనంటూ చేసిన నిరాశాపూరిత వ్యాఖ్యలు, వైసీపీ అభ్యర్థుల మనోస్థైర్యాన్ని దారుణంగా దెబ్బతీసినట్లు స్పష్టమవుతోంది. ఆయన వ్యాఖ్యలు ఇకపై డబ్బు ఖర్చు చేయకూడదన్న నిర్ణయానికి దారితీసినట్లు కనిపిస్తోంది. మరోవైపు విపక్షంలో ఉన్నప్పుడు అధికారులపై ఫిర్యాదు చేసి, వారిపై వేటు వేయించిన వైసీపీ.. ఇప్పుడు ఈసీ అదే పనిచేస్తే మాత్రం, గావుకేకలు పెట్టడం వల్ల వైసీపీకి జనంలో ఉన్న కొద్దిపాటి విశ్వసనీయత కూడా పోయినట్టయింది.

## ఇంత దిగజారిన ప్రధానిని ఎప్పుడూ చూడలేదు..?

(మొదటిపేజీ తరువాయి..)
జరుగుతాయా లేదా అనే అనుమానం వ్యక్తం చేశారు.

దీనిపై కొన్ని సంస్థలు హైకోర్టుకు వెళ్లాయి. అవసరమైతే ప్రభుత్వం కూడా వెళ్తుంది. మోడీ చెప్పినా..ఇంకెవరు చెప్పినా.. కూటమి గెలిచే అవకాశాలు ఎక్కడున్నాయి ఈసీని తమ చెప్పు చేతల్లో పెట్టుకుని ఆడించడం ధర్మం కాదు. మోడీ ఎవరో చెప్పింది మాట్లాడతారు.

ముగ్గురూ తోడు దొంగలే. ఒక దొంగ మరొక దొంగకు సహకరించుకుంటున్నారు.

ఈ తోడు దొంగల కూటమి ఏ స్క్రిప్ట్ ఇస్తే ఆది చదివేసి వెళ్తారు..అంతే! వీళ్లా మా గురించి మాట్లాడేది? ఆయనొచ్చి మాకు శుద్ధులు చెప్తాడా? ఆయన అదే నోటితో చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంగా వాడుకున్నాడని చెప్పాడుగా? ఇప్పుడు మర్చిపోయాడా? ఏ పార్టీతో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా మాట్లాడటమేనా? ఆ పదవికి విలువ తీసేస్తున్నారు. ప్రధాన మంత్రి మాటలంటే దానికి ఒక పవిత్రత ఉండాలి. ఈ దేశంలో ఎంతో మంది ప్రధానిమంత్రులుగా చేశారు. ఇంత దిగజారిపోయి మాట్లాడే వ్యక్తిని ఎప్పుడూ చూడలేదు.

పోలవరంలో అవినీతి జరిగిందంటే, విచారణ చేయించుకోవచ్చుగా? పోలవరానికి ప్రధానమంత్రి.. రూ.15 వేల కోట్లకు ఈసీలు ఇవ్వకుండానే నిధులు విడుదల చేశారా? అందులో అవినీతి జరిగింది అనే అనుమానం వస్తే తన టీంను పంపి విచారణ చేయించవచ్చు కదా? ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి అంత వేక్‌గా మాట్లాడకూడదు కదా?

## కేసీఆర్ చరిత్ర హీనుడుగా మారిపోతాడు

(మొదటిపేజీ తరువాయి..)
ఎప్పుడైనా ఆలోచించిదా? వరంగల్‌కు పదేళ్లలో ఎందుకు నిధులు



ఇవ్వలేదు..బీఆర్ఎస్ నేతలు 100 రోజులు కాకముందే దిగిపొమ్మని అంటున్నారు.. దారిన పోయే దానయ్య వచ్చి సీఎం కుర్చీలో నుంచి దిగిపో అంటే పోతమా..?

కేసీఆర్ ఇక నీకు పదవి కలే.. పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది.తులసి వనం లాంటి తెలంగాణ నుంచి గంజాయి , డ్రగ్స్ ను ఏరిపారేస్తున్నాం.కేసీఆర్ నీకు బుద్ధి, జ్ఞానం ఉంటే అసెంబ్లీ కి వచ్చి సలహాలు,సూచనలు ఇచ్చేది ఉండే.టెక్స్ టైల్ పార్క్ కు నిధులు రాలేదు.. బయ్యారం ఉక్కు కు పాతర వేశారు.. కేసీఆర్ లాంటి వారు చరిత్ర కాలగర్భంలో కలిసిపోయారు.

కేసీఆర్ చరిత్ర హీనుడుగా మారిపోతాడు.. రైతు భరోసా నిధులు ఆపిన వారి కుట్రను తిప్పికొట్టాలి.పదేళ్లలో 100 యేళ్లకు సరిపోయే విధ్వంసాన్ని చేశారు.. కేసీఆర్ ను ఇంత కాలం తెలంగాణ ఎలా భరించిందో. రాణి రుద్రమ సాక్షిగా వరంగల్ లో ఎయిర్ పోర్ట్ కు , అవుటర్ రింగ్ రోడ్ కు టెక్స్ టైల్ పార్క్ కు నిధులు ఇస్తాం. కడియం శ్రీహరి ముప్పై యేళ్ల నీతి నిజాయితీతో ప్రజలకు సేవ చేశారు.. ఆయన చిత్తశుద్దిని చూస్తే కడియం కావ్య కి టికెట్ ఇచ్చాం.కడియం శ్రీహరి తెలంగాణ ఉద్యమంలో చిత్తశుద్ధితో పాల్గొన్నారు.కడియం శ్రీహరి అనుభవాన్ని తెలంగాణ కోసం వినియోగించుకోవాలనుకున్నాం..

ఎస్సీ వర్గీకరణపై ఢిల్లీలో కడియం కావ్య పోరాటం చేస్తుంది.బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఒక అనకొండ, భూములు ఆక్రమించుకుంటే జనాలు తరిమికొట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను వరంగల్ ప్రజలు తిప్పికొట్టి కడియం కావ్య ను గెలిపిస్తారు.నమో అంటే నమ్మించి మోసం చేయడం.. మోదీని ఎవరూ నమ్మరు. మోదీ ... ఆరూరి రమేష్ మహాత్మా గాంధీకి తమ్ముడా, సత్య హరిశ్చంద్రుడా? సమయం వచ్చినప్పుడు కొండా మురళీకి పార్టీ మంచి అవకాశం ఇస్తుంది.



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ధి | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ధి |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

## 13న ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే 13న ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించింది.ఎన్నికల ఫలితాల తేదీ అయిన జూన్ 4న వేతనంతో కూడిన సెలవును కూడా మంజూరు చేసింది. కాగా.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేతనంతో కూడిన సెలవులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు.

ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఎన్నికల అధికారులు సెలవులు ఇచ్చారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13, 2024న ఒకే దశలో జరుగుతాయి. మొత్తం ఏడు దశల్లోని ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది. రాష్ట్రంలో వేడి గాలుల కారణంగా 12



లోక్‌సభ నియోజక వర్గాల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గంట వరకు పొడిగించబడింది.

## అవినాష్‌ను గెలిపిస్తే... జైలులో కలవాలి

(మొదటిపేజీ తరువాయి..)
వివేకా హత్య జరిగినప్పుడు సాక్ష్యాలు తుడిచేస్తున్నప్పుడు పక్కనే నిలబడి చూస్తూ ఉన్నాడట...పోలీసులకు చెప్పాల్సిన బాధ్యత లేదా? అవినాష్ చిన్న పిల్లోడు అంట..ఒక సర్టిఫికెట్ రవీంద్రనాథ్ ఇస్తాడు...మరో సర్టిఫికెట్ జగన్ ఇస్తాడు. అవినాష్‌రెడ్డి చిన్నపిల్లాడు కాదు...అమాయకుడు కాదు.. వివేకా హత్య నిందితుడు. న్యాయం కోసం కొంగు పట్టి అడుగుతున్నాం. కడప ప్రజలు న్యాయం వైపు నిలబడతారా? నేరం వైపు నిలబడతారా? ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు.

### నా మేనమామ... ఒక్క పనికూడా చేయలేదట గెలిపిస్తారా?

కమలాపురం అభ్యర్థి నా మేనమామ. ఆయన ఎంత డబ్బులు ఇచ్చినా తీసుకోండి. నా మేనమామ నా కోసం ఇస్తాడు.. మేనమామకి బాధ్యత ఉంటుంది కదా? ఆయనకు ఓటేశారు.. ఒక్క పని అయినా చేశారా ? గాలేరు - నగరి ద్వారా 90 వేల ఎకరాలు సాగునీరు ఇస్తామన్నారు...ఇచ్చారా? సర్వారాయ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయలేదు.

సర్వారాయ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏమో కానీ, రవీంద్రనాథ్ రెడ్డి చేపల చెరువు, రొయ్యల చెరువుకు నీళ్లు వస్తున్నాయి. ఇదేనా రైతుల మీద మీకున్న ప్రేమ? అధికారం ఉన్నది మీ చెరువులు నింపుకోడానికా అని ప్రశ్నించారు. ల్యాండ్ ట్రైట్లింగ్ మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదు? మంచిదైతే దాని గురించి ఎందుకు దాచారు. చెప్పేదొకటి.. చేసేదొకటి.. మడమతిప్పడం మీ పేటెంట్ అని జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు.

## పవన్‌కు మెగా మద్దతు

(మొదటిపేజీ తరువాయి..)
ఈ నేపథ్యంలో తన తమ్ముడు, జనసేనాని పవన్ కల్యాణ్ కు మద్దతుగా మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా వీడియో సందేశాన్ని ఇచ్చారు. జనసేనానిని గెలిపించాలని వీడియోలో ఆయన కోరారు.

"కొణిదెల పవన్ కల్యాణ్ అమ్మ కడుపున ఆఖరి వాడిగా పుట్టినా అందరికీ మంచి చేయాలి, మేలు జరగాలి అనే విషయంలో ముందు వాడిగా ఉంటాడు. తన గురించి కంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం మా తమ్ముడు కల్యాణ్ బాబుది. ఎవరైనా అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏదైనా చేయాలనుకుంటారు. కానీ కల్యాణ్ తన సొంత సంపాదనను కౌలు రైతుల కన్నీళ్లు తుడిచేందుకు ఖర్చు పెట్టడం, సరిహద్దు వద్ద ప్రాణాలను ఒడ్డి పోరాడే జవాన్ల కోసం పెద్ద మొత్తం అందివ్వడం ఇలా ఎన్నెన్నో. ఆయన చేసిన పనులు చూస్తుంటే ఇలాంటి నాయకుడు కదా జనాలకు కావాల్సింది అనిపిస్తుంటుంది.

సినిమాల్లోకి తను బలవంతంగా వచ్చాడు. రాజకీయాల్లోకి మాత్రం ఇష్టంతో వచ్చాడు. ఏ తల్లికైనా తన కొడుకు కష్టపడుతుంటే గుండె తరుక్కుపోతుంది. అలాగే ఏ అన్నకైనా తన తమ్ముడు అనవసరంగా మాటలు పడుతుంటే బాధేస్తుంది. అలా బాధ పడుతున్న అమ్మకు ఈ అన్నయ్య ఒక మాట చెప్పాడు. నీ కొడుకు ఎంతో మంది తల్లుల కోసం,

బిడ్డల భవిష్యత్తు కోసం చేసే యుద్ధమమ్మా ఇది. మన బాధ కంటే అది ఎంతో గొప్పది అని చెప్పాను. అన్యాయాన్ని ఎదిరించకుండా మౌనంగా ఉండే మంచి వాళ్ల వల్లే ప్రజాస్వామ్యానికి ఎక్కువ నష్టమని నమ్మి జనం కోసం జనసైనికుడు అయ్యాడు. తను బలంగా నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాన్ని రాజకీయాలకు అంకితం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్.

ప్రజల కోసం, రాష్ట్రం కోసం ఆ శక్తిని వినియోగించాలంటే చట్ట సభల్లో ఆయన గొంతును మనం వినాలి. జనమే జయం అని నమ్మే జనసేనాని ఏం చేయగలడో మీరు చూడాలంటే పిఠాపురం ప్రజలు పవన్ ను గెలిపించాలి. సేవకుడిగా, సైనికుడిగా అండగా నిలబడతాడు, మీకోసం ఏమైనా సరే కలబడతాడు, మీ కల నిజం చేస్తాడు. పిఠాపురం ప్రజలకు మీ చిరంజీవి విన్నపం. గాజు గ్లాసు గుర్తుకు మీ ఓటు వేసి పవన్ కల్యాణ్ ను గెలిపించండి. జైహింద్" అని చిరంజీవి తన సందేశాన్ని ఇచ్చారు.

### జనసేనానికి నేచురల్ స్టార్ నాని మద్దతు

జనసేనాని పవన్ కల్యాణ్ కు నేచురల్ స్టార్ నాని మద్దతు తెలిపారు. ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పవన్ కల్యాణ్.. ఈ ఎన్నికల్లో గెలవాలని ఆకాంక్షించారు. పిఠాపురం అసెంబ్లీ పోరులో తలపడుతున్న జనసేనానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. సినీ కుటుంబంలో ఒకడిగా పవన్ కల్యాణ్ కు మద్దతు పలుకుతున్నట్లు వివరించారు. 'ఈ ఎన్నికల పోరాటంలో మీరు గెలవాలి.. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలి. ఆల్ ది వెరీ బెస్ట్ సర్' అంటూ నాని ట్వీట్ చేశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ మద్దతు కూడా పవన్ కల్యాణ్ కే ఉంటుందని నాని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బొత్స భాషకు ట్రాన్స్లేటర్ కావాలి

### బీజేపీ అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్ ఎద్దేవా

విజయవాడ,మహానాడు:
నిత్యం అవినీతిలో మునిగి తేలే బొత్స సత్యనారాయణ కి ట్రాన్స్లేటర్ కావాలని బిజెపి అధికార ప్రతినిధి ఆర్ డి.విల్సన్ ఎద్దేవా చేశారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా ఆరాధించే మోడీపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన



బొత్స ను రాష్ట్ర ప్రజలు క్షమించరన్నారు. నిత్య అవి నీతి లో ఓలలాడే బొత్స సత్యనారాయణ కు ప్రధాని నిందించే హక్కు లేదన్నారు.

జగన్మోహన్ రెడ్డి పాలన అంతిమ దశకు వచ్చిందని ఓటమి అంచులో చేరిన జగన్ ని దేవుడు కూడా కాపాడలే రన్నారు. బొత్స మెడపైన తుపాకి పెట్టి ప్రత్యర్థులు పైన విమర్శ బాణాలు ఎక్కించడం జగన్ బలహీనతకు నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వం అమరావతి నిర్మాణం చేస్తే దానిని స్మశానంగా అభివర్ణించిన బొత్స మొన్నటి వరకు ఉదయం సెక్రటేరియట్లో ఉన్నాడన్న విషయం మర్చిపోకూడదు అన్నారు.

3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 08, మే 2024

# తెలంగాణలో అకాల వర్షం

హైదరాబాద్, మహానాడు:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షం దంచి కొడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో విజృంభించింది.. దీంతో, ఎక్కడికక్కడ వరద నీరు నిలిచిపోయి వాహనాల రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. మరో పక్క, ఈదురు గాలులతో కూడిన వర్షం కావడంతో పలుచోట్ల చెట్లు, చెట్ల కొమ్మలు సైతం విరిగి పడ్డాయి. ఈ క్రమం లోనే విద్యుత్ వైర్లు తెగిపడి పలుచోట్లు కరెంట్ అంతరాయం కూడా ఏర్పడింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు పోలీసు శాఖ కీలక హెచ్చరిక చేసింది. "రాష్ట్రం లోని పలుప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుం డటంతో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి. పిడుగుల ప్రమాదం దృష్ట్యా చెట్ల కింద ఉండటం, ట్రాన్స్ఫార్మర్‌లు,




విద్యుత్ స్తంభాలను తాకటం చేయవద్దు.. శిథిలావస్థలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలి. అత్యవసర సమయాల్లో Dial100కు కాల్ చేయాలి" అని సూచనలు చేశారు..

## ఏ మొహం పెట్టుకొని
# వరంగల్‌కు మోదీ వస్తున్నాడు?

- కారును తూకానికి అమ్మాల్సిందే
- అల్లాటప్పా గా నేను సీఎం కుర్చీ లోకి రాలేదు
- వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి

వరంగల్,మహానాడు
తులసి వనంలో గంజాయి ఉన్నట్లు ఎర్రబెల్లి, ఆరూరి రమేష్ లాంటి వారు వరంగల్‌లో ఉన్నారు. భూములు ఎక్కడ కనిపించినా గద్దల్లా వాలి, అనకొండలా మింగేవాళ్లు బీఆర్ఎస్ తరుపున వరంగల్ ను పట్టి పీడుస్తున్నరు. బీఆర్ఎస్, బీజేపీ వేరు వేరు కాదు.. చీకటి ఒప్పందం చేసుకోని బీఆర్ఎస్ నాయకులను బీజేపీలోకి పంపించారు. వరంగల్ లో బీఆర్ఎస్ తరుపున ఒక డమ్మీని దిష్టి బొమ్మ లా నిలబెట్టారు. కాంగ్రెస్ ను ఓడించడానికి అంతర్గతంగా ఒప్పందం చేసుకున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల కష్టాన్ని వ్యాపారంగా చేసుకొని రాజకీయంగా చేస్తున్నారు. బీజేపీ ని గెలిపించడానికి బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి నేను వర్షంలో వరంగల్ వచ్చాను. బీజేపీ, బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి. బీజేపీకి ఎందుకు ఓటు వేయాలో ఈ ప్రాంత ప్రజలకు జవాబు చెప్పాలి. ఎందుకు ఓటు వేయాలో జవాబు చెప్పిన తర్వాతే మోదీ వరంగల్ లో అడుగుపెట్టాలి.

రాష్ట్ర పునర్విభజన చట్టంలో సోనియా గాంధీ ఖాజీపేట కు వరంగల్ కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారు. ఐటీఐఆర్, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లాంటివి తెలంగాణ సోనియమ్మ ఇచ్చారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లాతూర్ కు తరలించుకుపోయారు. వరంగల్ కు స్మార్ట్ సిటీ విషయంలో కేంద్రం నిర్లక్ష్యం వహించింది.. రామప్ప టెంపుల్ , వేయి స్తంభాల గుడికి కేంద్రం నిధులు ఇవ్వలేదు.

గాడిద గుడ్డు ఇచ్చామని వరంగల్ ప్రజలను ఓట్లు అడుగుతారా?ప్రధాని గుజరాత్ కు బుల్లెట్ ట్రైన్, టెంపుల్ సిటీ ఇస్తావు. మా వరంగల్ అవుటర్ రింగ్ ను ఎందుకు పూర్తి చేయలేదు? వరంగల్ ఎయిర్ పోర్టును ఎందుకు పట్టించుకోలేదు? వరంగల్ ను దిక్కులేని అనాథ నగరం గా చేశారు. పదేళ్లు మోదీ ఎందుకు వరంగల్ ను పట్టించుకోలేదు? కాజీపేట రైల్వే జంక్షన్ రద్దు చేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తోంది. ఏ మొహం పెట్టుకొని వరంగల్ కు మోదీ వస్తున్నాడు.

పదేళ్లు అధికారంలో తెలంగాణను విధ్వంసం చేసిన కేసీఆర్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు. ఓడించిన కేసీఆర్ లో మార్పు రాలేదు.. వంకర మాటలు మారలేదు. కేటీఆర్ .. తల కిందికి కాళ్లు పైకి పెట్టి తపస్సు చేసినా కారు ను తూకానికి అమ్మాల్సిందే.

కారు రాదని తెలిస్తే కేసీఆర్ బస్సు వేసుకొని బయలు దేరాడు. అల్లాటప్పా గా నేను సీఎం కుర్చీ లోకి రాలేదు..



లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు చెమట ధారపోసి , భుజాలు కాయలు కాసేలా మూడు రంగుల జెండా మోసీ అధికారాన్ని తెచ్చారు. నన్ను కుర్చీలో దించడానికి ప్రయత్నించి చూడు కేసీఆర్.. వరంగల్ మిర్చి ఎట్లా ఉంటుందో తెలుసా?

మూడు నెలల్లో ముప్పై వేల మంది నిరుద్యోగులకు ఎల్బీ స్టేడియంలో స్వయంగా నియామక పత్రాలు ఇచ్చాను. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. యాభై లక్షల కుటుంబాలకు రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నం. నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినం. బీసీలకు రిజర్వేషన్లు పెంచడానికి కులగణన చేస్తున్నాం.

పదేళ్లు అధికారంలో ఉన్న మోదీపైన ఎందుకు కేసీఆర్ మాట్లాడటం లేదు? బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ వరంగల్ సీటు ను బీజేపీకి తాకట్టు పెట్టాడు. కేసీఆర్ కు బీఆర్ఎస్ కార్యకర్తలే బుద్ధి చెప్తారు. డిసెంబర్ లో సెమీ ఫైనల్స్ గెలిచాం.. ఇప్పుడు ఫైనల్ గెలవాలి. తెలంగాణ వర్సెస్ గుజరాత్.. ఎవరు గెలుస్తారో చూద్దాం. గుజరాత్ టీం ను డకౌట్ చేసి చిత్తుచిత్తుగా ఓడించాలి. జరగబోయేది కేవలం ఎన్నికలు కావు యుద్ధం.. యుద్ధంలో వరంగల్ బిడ్డను నా వైపు నిలబడి గుజరాత్ ను ఓడించాలి.

కాకతీయ పౌరుషాన్ని చూపించి ఢిల్లీ సుల్తాన్ లను ఓడించాలి. వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కి లక్ష మెజారిటీ ఇవ్వాలి. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రతిపాదనలను తీసుకురావాలని అధికారులను ఆదేశిస్తున్న. తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతా.

# కేజ్రీవాల్‌పై ఎన్ఐఏ కేసు?

ఢిల్లీ,మహానాడు
తిహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కేజ్రీవాల్ పై తాజాగా మరో పెద్ద పిడుగు. ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థ 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నుంచి సుమారు రూ. 134 కోట్ల మేర నిధులను స్వీకరించారని కేజ్రీవాల్ పై ఫిర్యాదు అందిందని, దానిపై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)తో దర్యాప్తు చేయించాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వి.కె.సక్సేనా లేఖ రాశారు.

ఈ ఫిర్యాదును వరల్డ్ హిందూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ జాతీయ కార్యదర్శి ఆషూ మోంగియా చేసినట్లు లేఖలో ఎల్జీ పేర్కొన్నారు. దీనితో కేజ్రీవాల్‌పై ఎన్ఐఏ అధికారులు కేసు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పిటిషన్ ను సుప్రీంకోర్టు మంగళవారం పరిశీలించనున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

1993లో ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్లలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన కేసులో దోషి.. దేవేంద్ర సింగ్ భుల్లార్ ను విడుదల చేసేందుకు కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ పార్టీ భారీగా నిధులను తీసుకుందన్నది ఈ ఫిర్యాదులో ప్రధాన ఆరోపణ. భుల్లార్‌కు 2021 ఆగస్టు 25న టాడా కోర్టు మరణశిక్ష విధించింది. తర్వాత సుప్రీంకోర్టు ఆ శిక్షను జీవితఖైదుగా మార్చింది. 2023 డిసెంబరులో భుల్లార్ ముందస్తు విడుదలపై ఢిల్లీ ప్రభుత్వ శిక్షా




సమీక్ష బోర్డు సమావేశమైంది. ముందస్తు విడుదలకు భుల్లార్ అనర్హుడని తేల్చింది.

ఫిర్యాదులో భాగంగా ఓ వీడియో కూడా ఎల్జీకి అందింది. ఇందులో న్యూయార్క్ లోని రిచ్‌మండ్ హిల్స్ గురుద్వారాలో ఖలిస్థాన్ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ చేసిన ప్రసంగం కూడా ఉంది. 2014-22 మధ్య కాలంలో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ఖలిస్థాన్ సంస్థల నుంచి 16 మిలియన్ డాలర్లు ( సుమారు రూ.134 కోట్లు) నిధులు అందుకుందని ఆ ప్రసంగంలో పన్నూ ఆరోపించారు. ఆప్ మాజీ నేత మునీశ్ కుమార్ రైజాదా 'ఎక్స్'లో పెట్టిన చిత్రాలనూ లేఖలో వి.కె.సక్సేనా ప్రస్తావించారు. 2014లో రిచ్‌మండ్ గురుద్వారాలో ఖలిస్థాన్ నాయకులతో కేజ్రీవాల్ సమావేశమైన చిత్రాలను రైజాదా పోస్టు చేశారు.

# శిఖరమంత నాయకుడు... కొండంత అండగా....


- కొండలెక్కగలను... జనం వెతలు తీర్చగలను
- పేదలతో బీజేపీ అభ్యర్థి సుజనా మమేకం

విజయవాడ :
విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో అధిక భాగం ప్రజలు కొండల పైనే నివసిస్తున్నారు. ముఖ్యంగా పేద వర్గాల ప్రజలే ఎన్నో కష్టాలతో కొండలపై బతుకుని వెళ్లదీస్తున్నారు.ఇప్పటి వరకు ఏ ప్రజా నాయకుడు ఈ కొండల శిఖరాగ్ర భాగం వరకు వెళ్లింది లేదు.


అయితే నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సుజనా చౌదరి మాత్రం కొండలపై ప్రచారానికే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారు. కార్పొరేట్ సెక్టర్ నుంచి వచ్చిన సుజనా ఇలా పెదవర్గాల ప్రజలను స్పృశించ గలరా... అనే కొందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ అలవోకగా కొండల మెట్లు ఎక్కేస్తున్నారు. కొండ ప్రాంతాల ప్రజల సమస్త కష్టాలను ఆకళింపు చేసుకున్నారు.

కొన్నిచోట్ల సౌకర్యం లేని ప్రదేశాల్లో, మెట్ల పైనే సుజనా కూర్చుని ప్రజలతో మాట్లాడారు. అసలు తమ కోసం ఇంత శ్రమకు ఓర్చి కొండలపైకి ఎక్కిన నాయకుడిని ఇదే తొలిసారిగా చూడడం అని ప్రజలు అంటున్నారు. రాజకీయ లబ్ధి కోసం రాలేదని, ప్రతి సమస్యను తీర్చేందుకే తాను మీ ముందుకు వచ్చానంటూ కొండ ప్రాంతాల ప్రజలకు సుజనా భరోసా ఇస్తున్నారు.










# మా చివరి శ్వాస వరకు కుప్పం ప్రజలకు రుణపడి ఉంటాం

- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు
- రాష్ట్రాన్ని దోచుకోవడం, ప్రజలను హింసించడం జగన్ నైజం
- జగన్ మరోసారి సీఎం అయితే రాష్ట్రం వల్లకాడు అవుతుంది
- రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అవసరం
- ఓటు అనే ఆయుధంతో రాష్ట్ర తలరాతను మార్చాలి
- మే 13న రాక్షస పాలనకు ఓటుతో ఘోరీ కట్టాలి
- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి ఎన్నికల ప్రచారం
- శాంతిపురం మండలం, అనికెర, రేగడిదిన్నెపల్లె గ్రామస్తులకు భువనేశ్వరి పిలుపు

కుప్పం:
కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆదుకునేందుకు చంద్రబాబు కుటుంబం అన్ని వేళలా సిద్ధంగా ఉంది. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసిన కుప్పం ప్రజలకు మా కుటుంబమంతా జీవితాంతం రుణపడి ఉంటాం. మాకు కుప్పం ప్రజల నుండి ఏమీ అవసరం లేదు. చంద్రబాబుకు కూడా ఏమీ అవసరం లేదు. కానీ రాష్ట్ర భవిష్యత్తు, రాష్ట్ర ప్రజల జీవితాలు వైసీపీ పాలనతో ప్రమాదంలో పడ్డాయి.

జగన్మోహన్ రెడ్డి, తన పార్టీ నాయకులు రాష్ట్రాన్ని



అడ్డగోలుగా దోచుకుంటున్నారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, ఇసుక, మట్టి, గ్రావెల్, ఇలా ఏది దొరికితే దాన్ని దోచుకుని వైసీపీ నేతలు తమ జేబులు నింపుకుంటున్నారు. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గత ఐదేళ్లుగా కక్షసాధింపు చర్యలు, దాడులు, హత్యలతో పేట్రేగిపోతున్నారు. టీడీపీ కార్యకర్తలు ఐదేళ్లుగా నరకం అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ధరల భారంతో ఆర్థిక సమస్యలతో నలిగిపోతున్నారు. కానీ నోరెత్తి ప్రశ్నించే పరిస్థితి లేకుండా వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా వైసీపీ నాయకులు ప్రజలకు లేకుండా చేశారు.

ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రజల పక్షాన చంద్రబాబు, లోకేష్ నిలబడి పోరాడినందుకు వైసీపీ ప్రభుత్వం వారిని పెట్టని ఇబ్బంది లేదు. అయినప్పటికీ రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం మా కుటుంబం పోరాడుతోంది. రాష్ట్ర ప్రజలు కూడా తమను ఎవరు కాపాడతారు? ఎవరు దాడులు చేస్తారు? అనే అంశాలను పునరాలోచించుకోవాలి. రాష్ట్రాన్ని దోచుకోవడానికి అలవాటు పడిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజల భూములపై కన్ను పడింది. అందుకే ల్యాండ్ టైటిలింగ్ అనే భూదోపిడీ చట్టాన్ని తీసుకొచ్చాడు. దీన్ని అమలు చేసి మనకు తెలియకుండానే మన భూములను తాకట్టు పెట్టి వాళ్ల జేబులు నింపుకోవాలని చూస్తున్నాడు.

ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు మేల్కొని తమకు అన్యాయం చేస్తున్న దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సంసిద్ధం కావాలి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుని రాక్షస ప్రభుత్వాన్ని గద్దె దించి, ప్రజల ప్రభుత్వానికి స్వాగతం పలకాలని కోరుతున్నాను. రానున్న 6 రోజులు చాలా కీలకమైనవి. వైసీపీ ప్రలోభాలకు గురికాకుండా మీ భవిష్యత్తును ఓటుతో కాపాడుకోవాలి. వైసీపీ ప్రభుత్వాన్ని మే 13న జరిగే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపేయాలి. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు మ్యానిఫెస్టోను ప్రకటించారు.

అదేవిధంగా మహిళల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సూపర్ సిక్స్, మహాశక్తి పథకాలను ప్రకటించారు. చంద్రబాబు ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేసి ప్రజల పక్షాన నిలబడతారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి యువతను ఆదుకుంటారు. రాష్ట్రాభివృద్ధిని పరుగులు పెట్టించడానికి 75ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారు.

రాష్ట్ర ప్రజలు తమ కోసం కష్టపడుతున్నది ఎవరు? ఇంట్లో కూర్చుని ప్రజలను దోచుకుంటుంది ఎవరు? అనే విషయాలను గమనించాలి. టీడీపీ కార్యకర్తలు తమ స్పీడును మరింత పెంచాలి...సైకిల్ స్పీడును పెంచాలి...అడ్డొచ్చే దుర్మార్గులను తొక్కుకుంటూ ముందుకు వెళ్లాలి...ఎక్కడా వెనక్కి తిరిగి చూడకూడదు. ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించే వరకు ఏ ఒక్కరూ విశ్రమించకూడదు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 08, మే 2024

# తక్షణమే సహాయక చర్యలు చేపట్టండి

- జీహెచ్ఎంసీ, ట్రాన్స్‌కో, పోలీసు అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- లోతట్టు కాలనీలు, ట్రాఫిక్, విద్యుత్ సమస్యపై సమీక్ష
- సహాయక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు

హైదరాబాద్:

భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమవడం, ట్రాఫిక్ సమస్యలు, విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. వరంగల్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి నుంచే జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సిటీ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాస రెడ్డి, ట్రాన్స్‌కో సీఎండీ ఎస్.ఏ.ఎం రిజ్వి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు.

భారీ వర్షాలు, ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి



తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన చేయూతను అందించాలని సూచించారు.


నగరంలో ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టండి.

# ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రజలకు మంచి చేసే వ్యవస్థ కాదు

- సమాజాన్ని విచ్ఛిన్నం చేసే చట్టం
- ప్రజలను నియంత్రించడానికి తెచ్చిన చట్టం
- భవిష్యత్‌లో టైటిల్ ప్రూవ్ చేసుకోవాలంటే ఎంత ఇబ్బంది పడాలి?
- ప్రముఖ జర్నలిస్టు పూల విక్రం ముఖాముఖిలో విశ్రాంత ఐఏఎస్ అధికారి పి.వి.రమేష్?

విజయవాడ,మహానాడు:

ఆందోళనతో, బాధతో ట్వీట్ చేశా. కృష్ణా జిల్లా విన్నకోటలో నా తండ్రి పేరు మీద తొమ్మిదిన్నర ఎకరాల భూమి ఉంది. నా తండ్రి చనిపోయే ముందే వీలునామా రాశారు. 30 మంది రైతులు కలిసి చేపల చెరువు ఏర్పాటు చేశారు. నా తండ్రి భూములను మ్యుటేషన్ చేయమని తహసీల్దారు లేఖ రాశా.



తహసీల్దార్ మ్యుటేషన్ ను తిరస్కరించారు. నా భూమిని ప్రత్యక్షంగా చూపించాలని తహసీల్దార్ చెప్పారు. చేపల చెరువుగా మారిన 120 ఎకరాల్లో మా భూమిని ఎలా గుర్తించాలి విషయాన్ని సీసీఎల్ఏ దృష్టికి తీసుకెళ్లాను. భూమిని మ్యుటేషన్ చేయమని కలెక్టర్‌కు సీసీఎల్ఏ ఉత్తర్వులు ఇచ్చారు. వీటిని కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌కు



పంపాను. ఇంతవరకూ స్పందన లేదు.

వివాదంలో ఉంది కనుకే మ్యుటేషన్ జరగలేదనడం అవాస్తవం. మా తండ్రికి చెందిన తొమ్మిదిన్నర ఎకరాలు ఆయన కష్టార్జితం.. దీనికి పట్టా ఉంది. చీఫ్ సెక్రటరీగా పని చేసిన నేను కేవలం మ్యుటేషన్‌కే ఇబ్బందిపడుతున్నా. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా బదిలీకే ఇంత ఇబ్బందైతే భవిష్యత్‌లో పరిస్థితి ఏంటి?

భవిష్యత్‌లో టైటిల్ ప్రూవ్ చేసుకోవాలంటే ఎంత ఇబ్బంది పడాలి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రజలకు మంచి చేసే వ్యవస్థ కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే చట్టం ఇది. ఇది ప్రజలకు కోసం తెచ్చింది కాదు వారిని నియంత్రించడానికి తెచ్చినట్లు ఉంది.

# కుటుంబసభ్యులే నమ్మని జగన్‌ను 5 కోట్ల మంది ప్రజలెలా నమ్మాలి?

- ప్రజాప్రభుత్వం వచ్చాక విశాఖను ఐటి రాజధానిగా అభివృద్ధి చేస్తాం!
- 5 కోట్ల మంది ఆంధ్రులు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం!
- కూల్చడం మా బ్లడ్ లో లేదు, రుషికొండను ప్రజావసరాలకే వినియోగిస్తాం
- ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ సొమ్మంతా ఏ పందికొక్కులు తిన్నాయో చెప్పాలి
- విజయనగరం యువగళం సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

విజయనగరం,మహానాడు

రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నాన్ని ఐటి రాజధానిగా తీర్చిదిద్దుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయనగరం ఎంఆర్ స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన యువగళం సభలో యువనేత పాల్గొన్నారు. కార్యక్రమానికి జర్నలిస్టు గోపి యాంకర్‌గా వ్యవహరించారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చాక మూడునెలలకే జగన్ మూడు ముక్కలాట మొదలెట్టారు. కర్నూలు న్యాయరాజధాని, ఉత్తరాంధ్రకు పరిపాలన రాజధాని, లెజిస్లేటివ్ క్యాపిటల్ గా అమరావతి అన్నారు. కర్నూలులో ఒక్క ఇటుకలేదు, అమరావతిని సర్వనాశనంచేశాడు. విశాఖ పట్నంలో ఒక్క భవనమైనా కట్టారా? రుషికొండకు గుండుకొట్టి ఒక్క వ్యక్తి బతకడానికి 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ డబ్బుతో విజయనగరం జిల్లాలో పేదలందరికీ ఇళ్లు నిర్మించే అవకాశం ఉండేది. నిబంధనలు ఉల్లంఘించి రుషికొండలో కట్టిన ప్యాలెస్ కు కేంద్రం 200 కోట్ల పెనాల్టీ కూడా విధించింది.

మొత్తం 700 కోట్లు దుర్వినియోగం చేశారు. రాష్ట్రపతి భవనానికి కూడా అంత ఖర్చుపెట్టలేదు. కూల్చడం టిడిపి బ్లడ్ లో లేదు. చంద్రబాబుకు కట్టడమే తెలుసు, కూల్చడం తెలియదు, ఎప్పుడు నిర్మాణాలు చేయాలి, పిల్లల భవిష్యత్ మార్చాలని ఆలోచిస్తారు, బిడ్డల జీవితాలు మార్చాలని ఆలోచించేవ్యక్తి చంద్రబాబు. అధికారంలోకి వచ్చాక ముందు రుషికొండ ప్యాలెస్‌లో ఏం ఉందో పరిశీలించి, దేనికి ఉపయోగించాలో నిర్ణయిస్తాం.

### ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం

చంద్రబాబుగారు అసెంబ్లీ సాక్షిగా ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అమరావతి రాజధాని చట్టం తెచ్చారు. అదే సభలో జగన్ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేదానికి సిద్ధంగా లేను, అమరావతికి మద్దతు తెలుపుతున్నానని చెప్పి, 30వేలఎకరాల్లో రాజధాని కట్టాలన్నారు. రాష్ట్ర భవిష్యత్ కూడా అమరావతి రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చారు. సచివాలయం, అసెంబ్లీ, రోడ్ల నిర్మాణం చేపట్టాం. 2019లో రాష్ట్రప్రజలు ఒక్క అవకాశం మాయలో పడ్డారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ గానీ, ఒక్కరికి ఉద్యోగం గానీ వచ్చిందా? ఎక్కడ చూసినా భూకబ్జాలు, దోపిడీలు, ఇసుక, గంజాయి, డ్రగ్స్ మాఫియాలు, హత్యలు, మానభంగాలు.

పక్క రాష్ట్రాల పత్రికల్లో ప్రతిరోజూ పెట్టుబడుల వార్తలు వస్తున్నాయి. పాలనసౌలభ్యం కోసం ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నది మా విధానం. అందులో భాగంగానే అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, కర్నూలులో రెన్యువబుల్, సిమెంట్, ఉత్తరాంధ్రను ఐటికేంద్రంగా అభివృద్ధి చేయడానికి అడుగులు వేశాం. భోగాపురం విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని భావించి భూసేకరణ కూడా పూర్తిచేశాం. నెలలో మన ప్రభుత్వం వస్తుంది, ఆగిపోయిన పనులన్నీ ప్రారంభిస్తాం. అయిదుకోట్ల ఆంధ్రులు గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం.

పక్క దేశాల్లో కూడా చెప్పుకునేలా రాజధాని నిర్మాణం చేపడతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపిస్తాం. అన్నిజిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం. చంద్రబాబు అంటే




బ్రాండ్, జగన్ అంటే జైలు, చాలామంది వెయిటింగ్ లో ఉన్నారు. మేం వచ్చాక మొదటివందరోజుల్లో పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఐటిమంత్రిగా ఉన్నపుడు విశాఖకు పరిశ్రమలు తెచ్చాను. ఈసారి ఎక్కువ ఉద్యోగాలు కల్పించేవారికి ఇన్సెంటివ్స్ ఇస్తాం. స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాం.

### కుటుంబసభ్యులే వైసిపి నేతలను నమ్మడంలేదు

జగన్ ఒక బిల్డప్ బాబాయి, వెయ్యికోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి నువ్వే మా నమ్మకం అని బోర్డులు పెట్టారు. కుటుంబ సభ్యులే ఆయనను నమ్మడం లేదు, వైసిపి నాయకులకు వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. హత్యారాజకీయాలు చేసిన అన్నను నమ్మవద్దని చెల్లి సునీత చెప్పింది. జగన్ కు ఓటువేస్తే మా కుటుంబానికి పట్టిన గతే రాష్ట్రానికి అని చిన్నమ్మ సౌభాగమ్మ చెప్పింది, జగనన్న ఊసరవెల్లి అని చెల్లెమ్మ షర్మిల చెప్పింది, వైఎస్ విజయలక్ష్మి కూడా భయపడి అమెరికా వెళ్లిపోయింది. కుటుంబసభ్యులే నమ్మని జగన్ ను ప్రజలు ఎలా నమ్మాలి? అంబటి రాంబాబు నీచుడు, దుర్మార్గుడు అని ఆయన అల్లుడు చెప్పారు.

సొంత కొడుకుకే న్యాయం చేయలేదని ముత్యాలనాయుడు కుమారుడు చెప్పాడు. ముద్రగడ గారి కూతురు మీడియా ముందు వైఎస్ జగన్ మా తండ్రిని ట్రాప్ లో పడేశారని, వాడుకుని వదిలేస్తాడని చెప్పింది. దువ్వాడ శ్రీను భార్య తన భర్తకు ఓటువేయద్దని చెప్పింది. జగన్, వైసిపి నాయకులను వారి కుటుంబసభ్యులు నమ్మడం లేదు. 5కోట్ల మంది ప్రజలు ఎలానమ్మాలి?

### జగన్ పాలనలో తొలిబాధితులు యువతీయువకులే!

జగన్ కు ఎంటర్ ప్రెన్యూర్ అంటే తెలియదు. ఆయన సిఎం కావడంవల్లే యువత ఉద్యోగాల్లేక ఇబ్బందులు పడుతున్నారు. 2014లో ఎపి విభజన జరిగింది. రాజధాని లేని రాష్ట్రంగా ప్రయాణం ప్రారంభించి, అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ నిర్మించాం. రాష్ట్రానికి 15లక్షల కోట్లు పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు కుదుర్చుకుని, 6లక్షల ఉద్యోగాలిచ్చాం. 2019లో ఒక్క అవకాశం మాయమాటలో పడి మోసపోయాం. జగన్ పాలనలో యువతీ యువకులే మొదటి బాధితులు, అధికారంలోకి వచ్చాక 2.3లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అన్నాడు. ఒక్క ఉద్యోగం ఇచ్చాడా?

పిల్లలు కాలేజిల నుంచి బయటకువచ్చే సమయానికి ఉద్యోగాల్లేవు. ప్రతిఏటా కానిస్టేబుల్ పోస్టులు అన్నాడు, ఒక్క పోస్టు లేదు, స్టడీసర్కిల్ రద్దు చేశాడు, ఫీ రీఎంబర్స్ మెంట్ లేదు, నిరుపేద విద్యార్థులకు విదేశీవిద్య కూడా రద్దు చేశాడు జగన్. జగన్ సిఎం అయ్యాక గతంలో తెచ్చిన పరిశ్రమలన్నీ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అమర్ రాజా, లులూ, హెచ్ ఎస్ బిసి హైదరాబాద్ వెళ్లిపోయాయి. ఉత్తరాంధ్రకు కోడిగుడ్డు తెచ్చాడు జగన్. ఐటి మంత్రిని కంపెనీలు అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతారు, అలాంటి వారు మనకు అవసరమా? నిరుద్యోగ యువతకు హామీ ఇస్తున్నా, తొలిసంతకం మెగా డిఎస్సీపైనే, సింగిల్ జాబ్ క్యాలెండర్ ప్రతిఏటా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తాం, అయిదేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేస్తాం, ప్రైవేటురంగంలో పెట్టుబడులు, పరిశ్రమలు రప్పించి 20లక్షల ఉద్యోగాలు తెస్తాం, ఉద్యోగం వచ్చేవరకు యువతకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

### 31మంది ఎంపిలను ఇస్తే ఏంచేశారు?

జగన్ ఊరూరా తిరిగి 25 గెలిపిస్తే ఢిల్లీ మెడలు వంచుతానని అన్నాడు. 31మందిని గెలిపిస్తే ఏనాడైనా మన గురించి పోరాడారా? ఆంధ్రులఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టారు. ఒక ఎంపి బాబాయి హత్యకేసులో పోలీసులు వస్తే దొంగచాటుగా హాస్పటల్ లో దాక్కున్నాడు. మరో ఎంపి రీల్స్ వీడియోలు చేస్తాడు, విశాఖ ఎంపి కుటుంబసభ్యులను కిడ్నాప్ కు గురైతే హైదరాబాద్ పారిపోయాడు.

వీరందరికంటే విజయసాయి అనే మరో దొంగ విశాఖను దోచేసి ప్యాలెస్ కు డబ్బులెక్కలు చెప్పే పనిలో బిజీగా ఉన్నాడు. 31మంది ఎంపిలు ఉంటే ఢిల్లీని వణికించాలి, స్వప్రయోజనాల కోసం రాష్ట్రప్రయోజనాలను తాకట్టు పెట్టారు, ఏనాడు రాష్ట్రం కోసం పోరాడలేదు. టిడిపికి పార్లమెంటులో టైగర్ ఉన్నాడు, రాష్ట్ర సమస్యలపై రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్ర గళాన్ని పార్లమెంటులో విన్పించారు. గుంటూరు ఎంపి జయదేవ్ పరిశ్రమలు, పెట్టుబడుల కోసం పార్లమెంటు సాక్షిగా పోరాడారు.

### ఆ సొమ్మంతా ఏ పంది కొక్కులు తింటున్నాయో చెప్పండి

బొత్స సత్యనారాయణ ప్రెస్ మీట్ చూశాక వారిలో వణుకు అర్థమైంది. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ మాఫియాలను ప్రధాని చెబితే అవన్నీ పాతవే అంటున్నాడు. టిడిపి అధికారంలో ఉన్నపుడు ట్రాక్టర్ వెయ్యి ఉన్నఇసుక ఇప్పుడు 7వేలు అమ్ముతున్నారు. ఏ పందికొక్కు ఆ డబ్బు తింటున్నారు, గతంలో



80 ఉన్నక్వార్టర్ ధర 180 అయింది... ఏ పందికొక్కు ప్రజల రక్తాన్ని తాగుతున్నారో చెప్పండి.

ప్రజల భూములకు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. మనం కష్టపడి భూములు కొన్నాం. జగన్ పోటోలు ఎందుకు, ఆయనేమైనా కొనిచ్చాడా? మన భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఆయన పెట్టుకుని జిరాక్స్ ఇస్తాడంట. భూతగాదా ఉంటే అధికారులే తేలుస్తారట. ఏమరపాటుగా ఉంటే మీ బిడ్డను అంటున్న జగన్ మీ భూములు కొట్టేస్తాడు.

### ఆంధ్రులారా మేలుకోండి... ఎన్నాళ్లీ వలస బతకులు?

మేలుకోండి ఆంధ్రులారా, ఎన్నాళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తాం. మనకు పౌరుషం, ఆత్మగౌరం లేదా? మన ఓటుపైనే భవిష్యత్ ఆధారపడి ఉంది. అయిదేళ్లలో చాలా నష్టపోయాం. మళ్లీ రాష్ట్రాన్ని జాబ్ క్యాపిటల్ గా మార్చాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రభుత్వం అశోక్ గజపతిరాజు గారిని ఎంత ఇబ్బంది పెట్టిందో చూశాం. కేంద్ర, రాష్ట్ర మంత్రిగా ఆయన పనిచేశారు. ఇవ్వడమే తప్ప చేయిచాచి తీసుకునే గుణం ఆయనకు లేదు.

అలాంటి కుటుంబంపై జగన్ దాడి చేశారు. ఆయనను సింహాచలం ట్రస్ట్ నుంచి గెంటేశారు. సింహాచలం భూములు కొట్టేయడానికి విజయసాయి, బొత్స ప్రయత్నించారు. రాష్ట్రం మళ్లీ మరోసారి నష్టపోకూడదు. ఇప్పటికే 30ఏళ్లు వెనక్కి పోయింది. విజయనగరం గడ్డపై పసుపుజెండా ఎగురవేయాలి. గతంలో మాదిరి ప్రత్యేక శ్రద్ధ వహించి, విజయనగరం జిల్లాకు పరిశ్రమలు తెస్తాం, యువతకు ఉపాధి కల్పించి వలసలను నివారిస్తాం.

జగన్ లా నేను పరదాలు కట్టుకుని తిరగను. జగన్‌లా చెట్లకొట్టను. నేను ఏనాడు తప్పుచేయలేదు. దమ్ముధైర్యంగా ప్రజలముందు నిలబడ్డా. మీతరపున పోరాడుతున్నందుకు నిన్న కూడా నాపై, చంద్రబాబుపై కేసులు పెట్టారు. బాంబులకే భయపడని కుటుంబం మాది, జగన్ చిల్లరకేసులకు భయపడతామా? జగన్ నీ టైమ్ అయిపోయింది, ఎపి ప్రజలు నిన్ను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. పవనన్న మంచి స్లోగన్ ఇచ్చారు, హలో ఏపీ, బైబై వైసిపి అని... అదే నినాదంతో ఈనెల 13న వైసిపికి బైబై చెప్పండి.

### ఉత్తరాంధ్రకు పట్టిన క్యాన్సర్ గడ్డ బొత్స కుటుంబం

ఉత్తరాంధ్ర దద్దరిల్లింది.... యువగళం యువగర్జనగా మారింది. ఈ సభ చూశాక తాడేపల్లి కొంపలో టివిలు పగడలడం ఖాయం. విజయనగరం రాజులు ఏలిన నేల ఇది, శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం కొలువైన నేల విజయనగరం. బొత్స కుటుంబం ఉత్తరాంధ్రను క్యాన్సర్ గడ్డలా పట్టారు. 2019లో బొత్స కుటుంబాన్ని గెలిపించారు, ఆ కుటుంబం జిల్లాను కేకు ముక్కలా కోసుకుని తింటున్నారు. బొత్స సత్యనారాయణ, అప్పలనర్సయ్య, చిన్నశ్రీను, బెల్లాన చంద్రశేఖర్ ఏరియాలవారీగా పంచుకున్నారు.

ఉత్తరాంధ్రలో వైసీపీ వచ్చాక ఒక్క ఉద్యోగం వచ్చిందా, ఒక్క పరిశ్రమ వచ్చిందా, వైసిపి వారు బాగుపడ్డారు, వారి కంపెనీలకు ఆదాయం పెరిగింది, వారికి అధికారమిస్తే అధికారులను అడ్డుపెట్టి భూములు కాజేస్తారు. గత టిడిపి హయాంలో విజయనగరం జిల్లా ఎంతో అభివృద్ధి చెందింది. తోటపల్లి ప్రాజెక్టుకు 774 కోట్లు వెచ్చించాం. ఉత్తరాంధ్ర సుజలస్రవంతి పనులు ప్రారంభిస్తే జగన్ వచ్చాక రద్దుచేశారు.

సెంచురియన్ యూనివర్సిటీ, భోగాపురం పోర్టుకు భూసేకరణతో పనులు ప్రారంభించింది చంద్రబాబు. గోస్తనీ, చంపావతి నదినుంచి విజయనగరానికి తాగునీరు తెచ్చాం, ఫ్లైఓవర్లు, బైపాస్ రోడ్లు నిర్మించాం, మహారాజా ఆసుపత్రి 300 పడకలకు విస్తరించాం, పేదలకు పెద్దఎత్తున టిడ్కో ఇళ్లు కట్టించాం. గతంలో మాదిరే ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధపెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

### అదితి, అప్పలనాయుడులను గెలిపించండి

అశోక్ గారి గురించి చెప్పాలంటే రోజంతా చెప్పాల్సి ఉంటుంది. నన్ను చిన్నపుడు ఎత్తుకున్నారు, అశోక్ గారిని చూస్తూ పెరిగాను. ఆయన ప్రజాఆదరణ చూశాను. మాజీ కేంద్ర, రాష్ట్రమంత్రిగా గాక సామాన్యుడిలా ప్రజల జీవితాల్లో మార్పు తేవాలని ప్రయత్నించారు. అశోక్ గజపతిగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అదితి వచ్చారు. బొత్స కుటుంబం ఎంత అవినీతి చేశారో చూశాం, విజయనగరం ఎంత వెనుకబడిందో చూశాం.

అదితిని గెలిపించి శాసనసభకు పంపండి. కేంద్రంలో మన తరపున ప్రశ్నించే స్వరం విన్పించే ఎంపి కావాలి. కూటమి బలపర్చిన కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించండి. చాలామంది మొదటిసారి ఓటువేయబోతున్నారు. ఓర్పు, సహనంతో సైకిల్ కు ఓటువేసి గెలిపించండి. గుర్తుతో అయోమయాన్ని సృష్టిస్తారు. అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని యువనేత లోకేష్ కోరారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 08, మే 2024




## ముస్లింల సర్వతోముఖాభివృద్ధి
# చంద్రబాబుతోనే సాధ్యం

- కూటమికి తన్జీమ్ ఈ ముఫ్తియాన్ మద్ధతు
- జగన్ అమరావతిని నాశనం చేసి ముస్లింలకు ద్రోహం చేశారు
- జగన్ పాలనలో ముస్లింలపై కిరాతక దాడులు, బలవంతపు మతమార్పిడిలు
- తన్జీమ్ ఈ ముఫ్తియాన్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు ముఫ్తీ ఇస్మాయిల్ ఖాసిమీ

**హైదరాబాద్, మహానాడు:**
ప్రపంచ ప్రఖ్యాత దియోబంద్ నగరం కేంద్రంగా పని చేస్తున్న తన్జీమ్ ఈ ముఫ్తియాన్ (ముఫ్తీల జాతీయ సంస్థ) నుండి ప్రధాన కార్యదర్శి షేక్ ఉల్ హదీస్ అల్లమా ముఫ్తీ జియా ఉల్లా ఖాన్ ఖాసిమి, కోశాధికారి అల్లమా ముఫ్తీ ఘుఫ్రాన్, ఆంధ్ర రాష్ట్ర



అధ్యక్షులు ముఫ్తీ ఇస్మాయిల్ ఖాసిమీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం నాడు సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి ఖాసిమి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో యావత్ ముస్లిం సమాజం సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేస్తుందని తెలిపారు. గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర అభివృద్ధి మరియు ముస్లిం సమాజ సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు చేసిన కృషిని మర్చిపోలేమన్నారు.

రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలు మన భవిష్యత్ ను, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ను, బావితరాల భవిష్యత్ ను నిర్దేశిస్తాయి. ముస్లిం యువతకు ఉపాధి లభించాలన్నా, వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నా, ముస్లింలతో కూడిన 5 కోట్ల ఆంధ్రుల రాజధాని అమరావతి పూర్తి కావాలన్నా చంద్రబాబు నాయుడు గారికి, తెలుగు దేశం పార్టీ బలపరిచిన అభ్యర్ధులకు ఈ కీలక ఎన్నికల్లో అండగా నిలవాలి. చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా మైనారిటీలు కృషి



చేయాలి.

అమరావతి రాజధానిగా కొనసాగటం ముస్లిం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. అమరావతి ప్రాంతంలో గుంటూరు తూర్పు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలతో పాటు ఇతర ప్రాంతాల్లో దాదాపు 9 లక్షల ముస్లింల జనాభా, 750కి పైగా మసీదులు, పలు ఆటోనగర్లు ఉన్నాయి. ఆటోనగర్లలో అత్యధికంగా ఉపాధి అవకాశాలు ఉండేవి ముస్లిం సమాజానికే అన్న సంగతి మనం మర్చిపోకూడదు.

సంస్థ కోశాధికారి అల్లమా ముఫ్తీ ఘుఫ్రాన్ మాట్లాడుతూ జగన్ పాలనలో ముస్లింలపై ఒక వైపు కిరాతక దాడులు, మరోవైపు బలవంతంపు మతమార్పిడిలు జరగటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

## పేదరికం లేని మంగళగిరి కోసం..
# నారా లోకేష్‌కు ఓటేయండి

- మంగళగిరి పట్టణం 10, 11 వార్డులలో నారా లోకేష్ కుటుంబ సభ్యుల ప్రచారం
- పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపిన ప్రజలు
- లోకేష్ ఐదేళ్లుగా కష్టపడుతూ నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యారు
- ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లోకేష్ లక్ష్యం
- సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం





**మంగళగిరి టౌన్, మే 07:**
మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి నారా లోకేష్‌కు ఓటేయాలని ఆయన కుటుంబ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణం 10,11 వార్డులలో మంగళవారం నారా లోకేష్ కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మినరసింహాస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా లోకేష్ అత్యధిక మేజార్టీతో గెలవాలని, కూడమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని వేడుకున్నారు.

అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కూటమి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. 13న జరిగే పోలింగ్ రోజు ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్‌ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళలు, ప్రజలు వీరికి అడుగడుగునా ఘన స్వాగతం పలికి హారతులిచ్చారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. భారీగా తరలి వచ్చిన ప్రజలతో రెండు వార్డులలో సందడి వాతావరణం నెలకొంది.




10వ వార్డులోని కుండల తయారి కేంద్రంలో కుండ తయారు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు వార్డుల ప్రజలు తమ సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేష్ ఐదేళ్లుగా కష్టపడుతూ నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యారని పేర్కొన్నారు. మంగళగిరిని ఆదర్శవంతమైన నియోజక వర్గంగా అభివృద్ధి చేయడమే నారా లోకేష్ లక్ష్యమని చెప్పారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు, నిరుద్యోగులకు మంచి మార్గాలు చూపిస్తారని, నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువస్తారని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజలకు మేలు చేయడం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పాడ్డాయని తెలిపారు. కూటమి అధికారం చేపట్టడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మెరుగుపడు తుందన్నారు. కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారని, ఈఎన్నికల్లో కూటమికి విజయం తథ్యమన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల బాగు కోసం టీడీపీకి ఓటువేయాలని కోరారు. నారా లోకేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

### సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం

టీడీపీ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతికుటుం బానికి ఉచితంగా మూడు సిలిండర్లు, తల్లికివందనం పేరుతో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు, ప్రతి మహిళలకు నెలకు రూ.15వందలు, నిరుద్యోగులకు ఉపాధి, భృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర ఉపయోగాలు ఉన్నట్లు చెప్పారు. చంద్రబాబు సీఎం అవగానే వీటిని అమలు చేస్తారని చెప్పారు. పింఛనుదారులకు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పక్షవాతం వంద శాతం ఉన్న వారికి రూ.10 వేలు పింఛన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

### వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వంసమే తప్ప అభివృద్ధి లేదు

వైసీపీ ఐదేళ్ల పాలనలో విధ్వసంమే తప్ప అభివృద్ధి సంక్షేమం జాడ లేదని మండిపడ్డారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తికాలేదన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను గాలికి వదిలేశారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ధ్వజమెత్తారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనుకబడిందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే, సంతోషంగా ఉండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, గారపాటి శ్రీనివాస్, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, శారదా దుర్గాప్రసాద్, కవిత ప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# ఇదీ..జగన్ మార్క్ భూ భక్ష పథకం...

- ల్యాండ్ టైట్లింగ్ చట్టం కాదు... జే గ్యాంగ్ టైట్లింగ్ చట్టం
- తాత,ముత్తాత జాగీరులాగా ప్రజల ఆస్తిపై కన్ను
- జగన్, బొత్స, ధర్మాన, సజ్జల పొంతన లేని వ్యాఖ్యలు
- ప్రజల కష్టార్జితానికి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు పేరేంది
- నీతి అయోగ్ చెప్పింది వేరు.. జగన్ గ్యాంగ్ మార్పులు చేసింది వేరు
- రెండిరటికీ తేడాలు గమనించండి...ప్రజలు మేల్కోవాలి
- బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

**మంగళగిరి:**
రాష్ట్రంలో పెట్టింది ల్యాండ్ టైట్లింగ్ చట్టం కాదని, జే గ్యాంగ్ టైట్లింగ్ చట్టమని ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ ధ్వజమెత్తారు. మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం...జగన్ గ్యాంగ్ ల్యాండ్ గ్రాబింగ్ చుట్టమని విమర్శించారు. ప్రజల ఆస్తిపై తన తాత,ముత్తాత జాగీరులాగా కన్నేసి కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై ముఖ్యమంత్రి జగన్, బొత్స, ధర్మాన, సజ్జల పరస్పరం పొంతన లేని వ్యాఖ్య లు చేస్తున్నారు. ఒకరు మంచి చట్టం అంటారు, మరొకరు చట్టం అమలులో లేదంటారు, ఇంకొకరు అమలు చేసేది కాదంటారు. ప్రజలను గందరగోళంలో నెట్టివేస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన చట్టాలు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అవకాశం లేదనే ధ్యాసలేని మంత్రులు పనిచేయడం దౌర్భాగ్యమని మండిపడ్డారు.

### ప్రజల ఆస్తులలో వైఎస్సార్ కుటుంబానికి వాటా ఉందా?

చట్టాలు మంచివే...అమలు చేసేవారికి దురుద్దేశాలు ఉన్నప్పుడు తప్పులు చేస్తారు. తమ స్వంత అవకాశాల కోసం తప్పులు చేయడంలో వైకాపా నాయకులు సిద్ధహస్తులు. రెవెన్యూ, డీకేటీ,




అటవీ, దేవాదాయ శాఖ భూములు దోపిడీ అయిపోయి ఇప్పుడు ప్రజల కష్టార్జితం లేదా వారసత్వ భూములపైన జేట గ్యాంగ్ కన్ను పడిరది. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష చట్టం అనే పదం ఎక్కడ నుంచి వచ్చింది? ప్రజల కష్టార్జితం లేదా వారసత్వ భూములకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు అనడమేంటి? ప్రజల ఆస్తులలో వైఎస్సార్ కుటుంబానికి వాటా ఉందా? ఆ వాటా ప్రజలకు వదులుకున్నట్లా? ఏమిటి ఈ దుర్మార్గమని ప్రశ్నించారు.

### నీతి ఆయోగ్ చెప్పిందేమిటి? మీరు చేసిందేమిటి?

ల్యాండ్ టైట్లింగ్ చట్టం సంబంధించి నీతి ఆయోగ్ చెప్పింది ఏమిటి? జగన్ చేసింది ఏమిటి? రైతుల పాస్ బుక్, టైటిల్‌డీడ్‌పై జగన్ ఫొటో నీతి ఆయోగ్ పెట్టమందా? ప్రజల ఆస్తుల సరిహద్దు రాళ్లపై జగన్ బొమ్మలు వేయమని నీతి అయోగ్ చెప్పిందా? ప్రజల ఆస్తుల రిజిస్ట్రేషన్ దస్తావేజులపై జగన్ ఛాయాచిత్రం పెట్టమని నీతి ఆయోగ్ చెప్పిందా? రాష్ట్రంలో ఇప్పుడు జగనన్న భూభక్ష నుంచి రక్షణ అవసరమైంది. ప్రజల ఆస్తులను జే గ్యాంగ్ నుంచి కాపాడాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరం. ల్యాండ్ టైట్లింగ్ చట్టం చాలా అస్పష్టంగా తయారుచేశారు. దోచేసిన లక్షలాది ఎకరాల అసైన్డ్ భూములు, ఏమయ్యా యో తెలియని 40 వేల ఎకరాలకు పైగా దేవాదాయ భూములు, అస్మదీయుల పవర్ ప్రాజెక్టుల కోసం దోచేసిన లక్షలాది ఎకరాల రెవెన్యూ, అటవీ, ప్రైవేటు భూములను ల్యాండ్ టైట్లింగ్ చట్టం ద్వారా ఇష్టం వచ్చిన నిబంధనలను చేర్చి క్రమబద్ధీకరిం చుకోవాలని జగన్ మార్పులు చేయాలని ప్రయత్నించడం వల్లే హైకోర్టులో ఈ చట్టం అమలుకు అడ్డంకులు ఏర్పడిరది నిజం కాదా? అని ప్రశ్నించారు.

### నీతి ఆయోగ్ సూచించిన అంశాలు, జగన్ చేసిన చట్టానికి మధ్య అంతరాలు ఇవే...

#### 1) టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నియామకం :

**నీతి ఆయోగ్ సిఫారసు ప్రకారం:** ప్రభుత్వ అధికారిని నియమించాలి.
**జగన్ తెచ్చిన చట్టం ప్రకారం:** ఎవరిన్నైనా నియమించుకోవచ్చు.
**జే గ్యాంగ్ ప్రణాళిక :** వైకాపా నాయకులను టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా
నామినేట్ చేసి ప్రజల ఆస్తులు దోచుకోవడం.

#### 2) రిజిస్టర్‌లో నమోదు అనంతరం ఆస్తి యాజమాన్య కాలపరిమితి:

**నీతి ఆయోగ్ సిఫారసు ప్రకారం :** మూడు సంవత్సరాలు
**జగన్ తెచ్చిన చట్టం ప్రకారం :** రెండు సంవత్సరాలు
**జే గ్యాంగ్ ప్రణాళిక:** అభ్యంతరాలు లేవనెత్తడం కోసం
తగిన సమయం ఇవ్వకుండా ఇతరుల
ఆస్తులు దోచుకోవడానికి.

#### 3) వివాదాల పరిష్కారం:

**నీతి ఆయోగ్ సిఫారసు ప్రకారం :** వివాదాల పరిష్కారానికి భూమి వివాదాల పరిష్కార అధికారికి పంపాలి.
**జగన్ తెచ్చిన చట్టం ప్రకారం :** నేరుగా ల్యాండ్ టైటిలింగ్ అప్పీలేట్ ఆఫీసర్‌కి పంపాలి.
**జే గ్యాంగ్ ప్రణాళిక :** అంటే ప్రజల భూముల మాటున వివాదాలను సృష్టించి పరిష్కారానికి
అవకాశం లేకుండా అప్పీలేట్ ఆఫీసర్‌కు పంపడం అంటే జగన్ గ్యాంగ్ ఆ భూములను వివాద పరిష్కారానికి అవకాశం ఇవ్వకుండా దోచేద్దామనే ప్రణాళిక కనపడుతుంది.

#### 4) తప్పు చేసిన అధికారులు, విధి నిర్వహణలో తప్పులకు చర్యలు:

**నీతి ఆయోగ్ సిఫారసు ప్రకారం :** చట్టరీత్యా శిక్షార్హులు.
**జగన్ తెచ్చిన చట్టం ప్రకారం:** ఆసక్తికరమైన విషయమేమిటంటే సెక్షన్ 67(2) ప్రకారం
తప్పు చేసిన అధికారులను, అవినీతి అధికారులను రక్షించాలని జగన్ ప్రభుత్వం కోరుకుంటుంది.
**జే గ్యాంగ్ ప్రణాళిక :** అవినీతి భూ కబ్జాదారుల పక్షాన ఉండి ప్రభుత్వాన్ని నిర్వహించ గలిగే అధికారులు ఎలాంటి చిక్కులు లేకుండా తప్పించుకోగలరని ఈ సెక్షన్ చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. ఇది చాలా నియంతృత్వ భావనగా ఉంది.

### నీతి ఆయోగ్ ప్రతిపాదనలకు నీళ్లు

పేద రైతులు, అట్టడుగు వర్గాల విలువైన భూములను లాక్కోవడానికి ఈ చట్టాన్ని సులువుగా ఉపయోగిం చుకునే భూ మాఫియా, భూ కబ్జాదారులతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా కక్ష సాధిస్తోందనడానికి పైన తెలిపిన నీతి ఆయోగ్ సూచనలను కాకుండా ఇష్టారాజ్యంగా జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం రూపొందించింది. నీతి ఆయోగ్ ప్రతిపాదనలకు విరుద్ధంగా ప్రజల స్వార్జితాన్ని దోచేసే విధంగా జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీరుతో భూ మాఫియా పెట్రేగిపోయే ప్రమాదం కనపడుతుంది. అందువల్లే హైకోర్టు ఈ చట్టాన్ని నిలుపుదల చేసింది.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 08, మే 2024

## ఉపాధి కూలీలకు వేతనం రూ.400 ఇస్తాం

- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి
- ముఖాముఖిలో పలుగు, పార పట్టి భరోసా

కడప, మహానాడు:

యోగి వేమన యూనివర్సిటీ ప్రాంగణంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలతో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ముఖాముఖిలో



పాల్గొన్నారు. వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద ఎటువంటి వసతుల కల్పన లేదని, రోజంతా కష్టపడ్డా 200 కన్నా ఎక్కువ ఇవ్వడం లేదని కూలీలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కూలీలకు భరోసా నింపేందుకు షర్మిల తాను సైతం పలుగు, పార పట్టి మట్టి తవ్వారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



నీరుగార్చాయి. పొద్దంతా పని చేస్తే ఇచ్చే వేతనం 200 కన్నా మించడం లేదు. వృద్ధులకు 150 కన్నా ఎక్కువ ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే రోజు వేతనం రూ.400 ఇస్తామని హామీ ఇచ్చారు. జగన్ బటన్ నొక్కుతున్నా అని చెప్పి ఉన్నది గుంజుకున్నాడు. ఒక చేతితో మట్టి చెంబు ఇచ్చి మరో చేతితో వెండి చెంబు తీసుకున్నాడని వ్యాఖ్యానించారు.

## జగన్ పాలనపై ఉద్యోగుల్లో పెద్దఎత్తున వ్యతిరేకత

- పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగించాలి
- మోదీ రాష్ట్ర పర్యటనకు విశేష స్పందన
- బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం

విజయవాడ, మహానాడు:

జగన్ పాలనపై ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చిందని బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 13న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో బీజేపీ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ పదేళ్లలో దేశం కోసం మోదీ ఏమి చేశారో ఈ సాంగ్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. అనకా పల్లి, రాజమండ్రి మోదీ పర్యటన అనంతరం ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. జగన్‌కు భయం పట్టుకుందన్నారు. ఉద్యోగులు కూడా ఈ అవినీతి ప్రభుత్వం మీద అసంతృప్తితో ఉన్నారని, ఎన్నడూ లేనంత గా పోస్టల్ బ్యాలెట్‌కు ముందుకు వచ్చి పెద్దఎత్తున వినియోగించుకుంటున్నారని వివరించారు. వారు కూటమికి మద్దతు తెలపడం అభినందనీయమన్నారు. 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఇచ్చారని, ఇంకా పొడిగించాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో జరిగిన అవకతవక లకు రాష్ట్ర ఎన్నికల అధికారులు బాధ్యత వహించాలని కోరారు.

### ప్రజల ఆస్తిపై జగన్ పెత్తనం ఏంటి...

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనేది జగన్ సొంతానికి వినియోగించు కుంటున్నారు. ఆయన ఫొటో పెట్టుకున్నారు. అసలు ఒకరికి సంబంధించిన ఆస్తి పట్టాలపై జగన్ పెత్తనం ఏంటి? అని ప్రశ్నించారు. రైతులు లోన్స్ తీసుకోవాలంటే జగన్ పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో సంబంధం లేదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్వాకమన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీలు ఇవ్వకుండా జగన్ పక్కదారి



పట్టించి మోసం చేశాడని ఆరోపించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిపించాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు చెప్పారు. బీజేపీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కేశవ్ కాంత్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా మోదీ అయోధ్య బాలరాముడు ప్రాణ ప్రతిష్ఠ తరువాత విజయవాడలో తొలిసారిగా పర్యటించనున్నారని, కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి జన ప్రభంజనంతో భాగస్వాములు కానున్నారని తెలిపారు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని బీజేపీ పార్టీ సాంగ్‌ను విడుదల చేయటం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా కో కన్వీనర్లు అభిలాష్, సతీష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ కోసం యుద్ధం చేద్దామా?

- చట్టం చేస్తమన్నరు.. ఏమైంది?
- రైతు బంధు రాలేదు : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



మెదక్:

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. మెదక్ లో ఆయన రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయన మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చైతన్య వంతమైన మెదక్ నియోజక వర్గంలో మంచి తీర్పు ఇవ్వాలని కోరుతున్నా.. ఐదు నెలల కిందట తెలంగాణ ఎట్లా ఉండే.. ఎంత ఆగమాగమైతుంది మీరందరూ గమనిస్తున్నరు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని అర చేతిలో వైకుంఠం చూపించి యావత్ తెలంగాణ ప్రజానికాన్ని దగా, మోసం చేసింది.

వాళ్లకు ఇష్టం వచ్చిన వాగ్ధానాలు చేశారు. ఏ వాగ్ధానం, హామీలు నెరవేర లేదు. ఒకటే ఒకటి ఉచిత బస్సు పెట్టారు. దాంతో మహిళలు కొట్టు కుంటున్నరు. ఆటో కార్మికులు రోడ్డున పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నరు. రైతు బంధు అందరికీ వచ్చిందా? 9వ తారీఖు అన్నడు.. మళ్లీ ఎన్నికల అని పెట్టి దాన్ని ముంచే ప్రయత్నం చేస్తున్నరు' అంటూ ధ్వజమెత్తారు..

'మహిళలకు రూ. 2500 వచ్చినయట కదా? మొన్న ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేనే కదా గెలిచింది. మరి రాలేదా? రూ. 15 వేలు వచ్చినయట కదా..? అంటే మోసమైందా? దగా అయ్యిందా? పాతవి కూడా వాళ్లు అమలు చేసే పరిస్థితి లేదు. రూ. లక్ష వరకు రుణ మాఫీ చేస్తానని రూ. 30 వేల కోట్లు రుణ మాఫీ చేశాం. ముఖ్యమంత్రి చెప్పిండు. రూ. 2 లక్షల రుణం తీసుకుంటే డిసెంబర్ 9న రుణ మాఫీ చేస్త అన్నడు. మరి మాఫీ జరిగిందా..? రైతు బంధు రాలేదు. ఏమీ రాలేదు. ఇలా 420 హామీలు.. ఆరు గ్యారంటీలు ఇచ్చారు.

ఎన్నికల్లో గెలువం గనే చట్టబద్ధం చేస్తాం. మీ అందరికీ ఇస్తామని ఏం చేయలేదు. చేయక పోగా బీఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్న సమయం లోని స్కీమ్ లను సరిగా అమలు చేయడం లేదు. ముఖ్యమంత్రి జిల్లాలు తీసేస్తాని అని చెబుతున్నడు. దాంట్లో మెదక్ జిల్లా తీసేస్తా అంటున్నడు. జిల్లా ఉండాలంటే మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామి రెడ్డి గెలవాలి. మెదక్ కోసం యుద్ధం చేద్దామా?' అని ప్రశ్నించగా.. చేద్దామని జనం నినదించారు.

'ఈ పాత జిల్లాలో పుట్టిన వాడిని కాబట్టి.. చాలా ప్రేమతో ఇక్కడ మెడికల్ కాలేజీ తెచ్చుకున్నాం. బ్రహ్మాండంగా రామాయంపేట డివిజన్ చేసుకున్నాం. మీరు కోరిన కోర్కెలు నెరవేర్చినం.. మీ మెదక్ వాళ్లకు బాగా తెలుసు. ఇదే కాంగ్రెస్, టీడీపీ రాజ్యంలో మొత్తం ఘనపురం ఎలా నాశనం చేశారో.. అందరూ బాధలు అనుభవించారు. దాదాపు రూ. 150 కోట్లతో ఘనపురం ఆనకట్టను బాగా చేసి.. ఎత్తు పెంచి బ్రహ్మాండంగా అందించాం. వంద పడకల ఆసుపత్రిని తెచ్చాం.


దాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకలకు కుదించింది. ఏడుపాయల వన దుర్గ భవానీ జాతర ఘనంగా జరగాలని రూ. 100 కోట్లు మంజూరు చేశాం.. మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తే దాన్ని రద్దు చేశారు. రామాయంపేట మున్సిపాలిటీకి రూ. 25 కోట్లు మంజూరు చేస్తే దాన్ని ముంచేసి వాపస్ తీసుకు పోతున్నరు. కొత్త హామీలు చేయక పోయినా పాత ప్రభుత్వంలో చేసిన మంజూరు వాటన్నింటిని ఈ రోజు రద్దు చేస్తున్నరు. మీరంతా గమనించాలి' అని సూచించారు..

## కూటమికి మద్దతు ప్రకటించిన నవతరం పార్టీ

- పోటీ నుంచి తప్పుకున్న అభ్యర్థులు
- రాక్షస పాలన అంతమే లక్ష్యమని వెల్లడి
- స్వాగతించిన టీడీపీ నేత వర్లరామయ్య

మంగళగిరి:

రాక్షస పాలన అంతమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమికి నవతరం పార్టీ మద్దతు ప్రకటించింది. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా కూటమికి మద్దతు ప్రకటించిన నవతరం పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట పోటీ నుంచి తప్పుకున్నట్లు తెలిపారు. టీడీపీ అధినేత ఆదేశాలతో ఆ పార్టీకి స్వాగతం పలుకుతున్నట్లు వర్ల రామయ్య తెలిపారు. రాక్షస పాలనను తరిమి కొట్టడానికి రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నాయని, ఎన్డీఏ అభ్యర్థుల గెలుపుకు స్వచ్ఛందంగా కృషి చేసేందుకు నవతరం పార్టీ మద్దతు తెలపడం అభినందనీయమ న్నారు. ఆ పార్టీ నాలుగు ఎంపీ స్థానాలు గాజు గ్లాసు గుర్తుతో శివారెడ్డి(గుంటూరు), యనమండ్ర కృష్ణకిషోం శర్మ (విజయవాడ), గండికోట రాజేష్‌శర్మ(విశాఖ), నలమల తిరుపతిరావు(బాపట్ల), అలాగే ఆరు అసెంబ్లీ స్థానాల్లో బోయన నరేష్(రాప్తాడు, గాజు గ్లాసు గుర్తు), షేక్ అయాజ్(ధర్మవరం, గాజు గ్లాజు గుర్తు), నందికోళ్ల రాజు(మండపేట, బకెట్ గుర్తు), శారా జ్యోతి(గాజువాక, బకెట్ గుర్తు) పోటీ నుంచి తప్పుకుని కూటమికి మద్దతు తెలపడం



గొప్ప విషయమన్నారు.

### ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకూడదనే మద్దతు

నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎటువంటి ఆంక్షలు లేకుండా రాక్షస పాలన అంతమే లక్ష్యంగా మా మద్దతు కూటమి తెలుపుతున్నాం. రాక్షస పాలన అంతానికి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతోనే మా పార్టీ నేతలు పోటీ నుంచి విరమించుకున్నట్లు తెలిపారు. 175 నియోజక వర్గాలు, 25 పార్లమెంట్‌లలో నవతరం పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులు కూటమికి మద్దతు తెలపాలని కోరారు. రాష్ట్రానికి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వంటి ప్రజా సేవకులు అవసరమని, రాష్ట్రాభివృద్ధికి కేంద్ర సహకారం ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కౌరవ సభ ఉండకూడదు గౌరవ సభ ఉండాలి. వారధి నిర్మాణంలో రాముడికి ఉడత సాయం చేసినట్లు ఎన్డీఏ కూటమికి తాము మద్దతు తెలిపినట్లు చెప్పారు.


## వృద్ధుల ఉసురు తీసిన అధికారులపై చర్యలు తీసుకోండి

- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
- మానవ హక్కుల సంఘానికి మాజీ ఎంపీ కనకమేడల లేఖ

అమరావతి, మహానాడు

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, పీఆర్ఆర్‌డీ పీఎస్ శశిభూషణ్, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ మంగళవారం జాతీయ మానవ హక్కుల సంఘానికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. పెన్షన్ పంపిణీ వ్యవహారంలో వారి అనాలోచిత నిర్ణయాల కారణంగా వృద్ధులు చనిపోయారని పేర్కొన్నారు. వాలంటీర్లను దూరం పెట్టి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఏప్రిల్ నెలలో వృద్ధులను గ్రామ సచివాలయాలకు పిలిచి ఇబ్బందులు పెట్టి 33 మంది మరణానికి కారణమ య్యారని తెలిపారు. వృద్ధులు ఇబ్బందులు పడతారని, ఇతర ఉద్యోగులతో ఇంటి దగ్గరే పెన్షన్ పంపిణీ చేయాలని ముందే తాము సీఎస్ జవహర్‌రెడ్డిని కోరినా పట్టించుకోలేదని వివరించారు.

డీబీటీ ద్వారా కొంత మంది పెన్షన్‌దారులకు బ్యాంకు ఖాతాలో



డబ్బులు జమ చేయడం సులభం కాదని గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి చెప్పినా పీఆర్ఆర్‌డీ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ పెడచెవిన పెట్టారని ఫిర్యాదు చేశారు. ముగ్గురు అధికారులు జగన్‌కు రాజకీయ లబ్ధిచేకూర్చేందుకు వృద్ధులపై కుట్ర పన్నారని తెలిపారు. మరణించి న వృద్ధుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఈ విషయాన్ని తీవ్రమైన నేరంగా పరిగణించి అధికారులపై చర్యలు తీసుకునేలా ఆదేశించాలని లేఖలో కోరారు.

## రైతుబంధు మంజూరైనా కావాలనే ఆపారు...




- డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

చౌటుప్పల్, మహానాడు:

రాష్ట్రంలోని రైతాంగ సోదరులకు అమలులో ఉన్న రైతు బీమా, రైతుబంధు పథకం కింద రూ.7624 కోట్లు మంజూరు చేశాం. కొంతమంది సీఎంపై ఫిర్యాదులతో అవి నిలిచిపోయాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. చౌటుప్పల్‌లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. బీజేపీ వ్యాపారుల పార్టీ...ఓటు వేస్తే వృధా అవుతుందని పేర్కొన్నారు. భువనగిరి లోక్‌సభ స్థానం కాంగ్రెస్‌కు కంచుకోట. సేవాభావం కలిగిన చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## ట్యాపింగ్ చేశారో లేదో మాకేం సంబంధం?

- ఇంటెలిజెన్స్ నివేదికలు మాత్రమే వస్తాయి
- వారు ట్యాపింగ్ చేశారో లేదో మాకేం సంబంధం
- ఆ అంశం ఆరోపణకు కూడా పనికిరాదని వ్యాఖ్యలు
- ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించిన కేసీఆర్

హైదరాబాద్, మహానాడు:

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం ఇంత తెలివి తక్కువగా ఆలోచిస్తుందని అనుకోలేదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి గూఢచారులుండడం, వారు నివేదిక లివ్వడం అత్యంత సహజమన్న ఆయన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అసలు ఆరోపణకు కూడా పనికిరాని అంశమని కొట్టి పడేశారు. ఓ ప్రముఖ మీడియా దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి గూఢచారులు ఇచ్చిన నివేదికలు సీఎం, ఇతర మంత్రుల చేతికి వస్తాయని...కానీ, వాళ్లు ట్యాపింగ్ చేశారా? లేదా? అనేది మాకేలా తెలుస్తుందని ప్రశ్నించారు. అది తమ పరిధిలోకే రాదని.. ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత తెలివితక్కువగా ఆలోచిస్తుందని తాను అనుకోలేదని చెప్పారు.

### మోదీ వికృతరూపానికి నిదర్శనం...కుమార్తె అరెస్ట్

తమ పదేళ్ల మా పాలనలో అద్భుతాలు సృష్టించామని.. ఐదు నెలల పాలనలోనే ప్రజలను కాంగ్రెస్ రాచిరంపాన పెట్టిందని మండిపడ్డారు. ఆ ప్రభావం పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా కనిపిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలను రెఫరెండమన్న సీఎం రేవంత్ తోక ముడిచారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆ రెండు పార్టీలు ఒకటేనని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో అనిశ్చితి వస్తుందని.. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే కొలువుదీరనుందని



ఉద్ఘాటించారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజార్టీ సీట్లు సాధిస్తుందని. సంకీర్ణ ప్రభుత్వంలో తాము కీలక పాత్ర పోషిస్తామన్నారు. ప్రధాని మోదీ వికృతరూపానికి ఢిల్లీ మద్యం కేసు నిదర్శనమని కేసీఆర్ ఫైరయ్యారు. ఆడబిడ్డ అని చూడకుండా అప్రజాస్వామికంగా, అరాచకంగా, క్రూరంగా తన కుమార్తె కవితను జైల్లో పెట్టించా రని ధ్వజమెత్తారు. మోదీ వికృత పాలనకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడతారని జోష్యం చెప్పారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 08, మే 2024



# సుజనాకు జై కొట్టిన బీసీ నేతలు

- సుజనా చౌదరి సమక్షంలో బి సి నేత కనిసెట్టి లక్ష్మణ రావు భాజాపాలో చేరిక
- వైకాపాకు మరో ఎదురు దెబ్బ

**విజయవాడ,మహానాడు:**
విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో రోజురోజుకు బీసీలందరూ భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతూ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి సుజనా చౌదరి సమక్షంలో ఆ పార్టీ లో చేరుతున్నారు. వైయస్ఆర్ బిసి నేత కనిశెట్టి లక్ష్మణరావు సుజనా చౌదరి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు కంశెట్టి లక్ష్మణ చేరికతో వైకాపాకు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వైకాపా పార్టీలో చురుగ్గా పనిచేసే కనిశెట్టి లక్ష్మణ చేరికతో బీసీలందరూ సుజనాకు జై కొట్టినట్టు స్పష్టంగా కనిపిస్తోందని నియోజకవర్గంలో సుజన గాలి బాగా వీస్తోందని పరిశీలకులు పేర్కొంటున్నారు. పెద్ద ఎత్తున వైకాపా నుంచి భాజపాలో చేరడంతో నియోజకవర్గంలో రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు కష్టపడండి

# అయిదేళ్లు మీకోసం కష్ట పడతా..

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**
ఎన్నికలకు సమయం నాలుగు రోజులే ఉన్నందున కూటమి శ్రేణులందరూ కష్టపడాలని, ఆ తర్వాత అయిదేళ్ళూ ప్రజల సంక్షేమం కోసం తాను కష్టపడతానని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు.



స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకుడు దాడి అప్పారావు నాయకత్వంలో భారీ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, భారీ ఎత్తున మైనారిటీలు-ముఖ్యంగా మహిళలు బీజేపీలో చేరారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీజేపీలో చేరడం ఆనందం కలిగించిందని, ఇదే స్ఫూర్తితో మరో నాలుగు రోజులు కష్టపడి తనకు బలం చేకూరేలా పనిచేయాలని కోరారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అయిదేళ్ళూ ప్రజా సేవకుడిగా పని చేస్తానని సుజనా హామీ ఇచ్చారు.

వైద్యం, విద్య తదితరాల అవసరాలు, ప్రజలకు కావాల్సిన. మౌలిక సదుపాయాలు తాను కల్పిస్తానని సుజనా తెలిపారు. పోలింగ్ ఉదయం ఆరు గంటలకే బూత్?లకు చేరుకుని ఓటింగ్ శాతం 70 దాటేలా ఓట్లు వేయాలని కోరారు. సీనియర్ న్యాయవాది గోగుశెట్టి వేంకటేశ్వర రావు, ఎమ్మెస్



బేగ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో దాడి అప్పారావు మాట్లాడుతూ తామందరం సుజనా గెలుపు కోసం పాటుపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కన్నా రజనీ, కనిశెట్టి లక్ష్మణరావు, పైలా సోమినాయుడు, కామా దేవరాజ్, కనిశెట్ట్ లక్ష్మణరావు, గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు తదితరులు ప్రసంగించారు.


### సుజనాదే విజయం: దేవినేని ఉమా

సుజనా చౌదరి విజయపథంలో దూసుకు వెళ్తున్నారని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. బీజేపీ ఎన్నికల కార్యాలయానికి దేవినేని ఉమా వచ్చారు. అమరావతి ఉద్యమంలో రైతులకు, కేంద్ర మంత్రిగా ఉన్న సుజనా అన్ని విధాలా ఎంతో సహకరించారని అన్నారు.పశ్చిమ నియోజక వర్గం అభివృద్ధికి సుజనా సంపూర్ణంగా సహకరిస్తారన్న నమ్మకం తమకు ఉందని ఉమా అన్నారు.

# భారతీయ జనతా పార్టీకి విశ్వ హిందీ పరిషత్తు సంపూర్ణ సహకారం

- సంస్థ అఖిల భారత అధ్యక్షుడు అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్
- తెలుగుదేశం , బిజెపి, జనసేన కూటమి అభ్యర్ధుల పక్షాన ప్రచారం

**విజయవాడ,మహానాడు:**



హిందీ, భారతీయ భాషల అభివృద్ధికి అండగా నిలుస్తామన్న ప్రధాని నరేంద్ర మోడీ భరోసా నేపథ్యంలో భారతీయ జనతా పార్టీకి ప్రస్తుత ఎన్నికలలో విశ్వ హిందీ పరిషత్తు సంపూర్ణ సహకారం అందించనుందని సంస్థ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ ప్రకటించారు. ఈ మేరకు విశ్వ హిందీ పరిషత్తు జాతీయ కార్యవర్గం తీర్మానించి అచార్య యార్లగడ్డను ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమికి తగిన ప్రచారం చేయాలని ఆదేశించింది.

ఆచార్య యార్లగడ్డ ఐక్యరాజ్యసమితిలో హిందీకి స్థానం కల్పించే క్రమంలో ఎనిమిది యూరేషియా దేశాలలో పర్యటి స్తుండగా, బుధవారం ఇండియా చేరుకోనున్నారు. తొలిదశలో గురువారం విజయవాడ పశ్చిమ, కైకలూరు, ఉండి శాసనసభ నియోజకవర్గాలలో, రాజమండ్రి పార్లమెంటు నియోజక వర్గంలో అచార్య యార్లగడ్డ పర్యటించి తమ సంఘీభావం తెలపనున్నారు. శుక్రవారం అనకాపల్లిలో ప్రచార కార్యక్రమానకి హాజరుకానున్నారు. అనంతరం ధర్మవరం, రాజంపేటలలో పర్యటించి కూటమి అభ్యర్ధుల విజయానికి కృషి చేస్తారు. విశ్వహిందీ పరిషత్తు జాతీయ కార్యదర్శి బిపిన్ కుమార్ ఈ మేరకు నిర్ణయించారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు చుక్కెదురు

- 20 వరకు కవితకు జ్యుడీషియల్ కస్టడీ

**ఢిల్లీ:**
ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో కోర్టులో దర్యాప్తు సంస్థలు హాజరుపరిచాయి. ఈ కేసు దర్యాప్తు పురోగతిని కోర్టుకు వివరించి కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని ఈడీ, సీబీఐ అధికారులు కోరారు. దీంతో ఈ నెల 20 వరకు కవితకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలిచ్చింది.

వారం రోజుల్లో కవితపై చార్జ్‌షీట్‌ను దాఖలు చేస్తామని కోర్టుకు ఈడీ అధికారులు వెల్లడించారు. జైలులో కవిత చదవడానికి 10 పుస్తకాలు అనుమతించాలని కోర్టును ఆమె న్యాయవాది నితీష్ రానా కోరారు. కోర్టులో కవితను 15 నిమిషాల పాటు కలిసేందుకు కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోర్టును న్యాయవాది కోరారు.

### ప్రజ్వల్ రేవన్నను దేశం దాటించారు: కవిత

రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.. ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రజ్వల్ రేవన్న లాంటి వాళ్లను విడిచిపెట్టి,



దేశం దాటించి నాలాంటి వాళ్లను అరెస్ట్ చేశారు. ఇది అన్యాయం, ఈ విషయాన్ని అందరూ గమనించాలి" అని కవిత వ్యాఖ్యానించారు.



# జగన్ పరిపాలనతో ఒక తరం నాశనం

- లక్షలు ఇచ్చినా వైసీపీ గెలుపు అసాధ్యం
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
జగన్ పరిపాలనతో ఒక తరం నాశనమైందని, ప్రజలు ఆయనను ఎప్పటికీ క్షమించరని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్షలు ఇచ్చినా జగన్ పార్టీకి ఓటు వేయటానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ప్రచారంలో ఆయన వెంట నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి గ్రామస్తులు పెద్దఎత్తున స్వాగతం పలికారు.

# రైతు భరోసాను బీజేపీ ఆపేసింది!

- రైతుల నోటికాడి ముద్దను లాగేసి.. అన్నదాతల నోట్లో మట్టి కొట్టింది
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మహానాడు:**
తెల్లారితే రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం జమవుతుందనగా నోటికాడి బుక్కను బీజేపీ లాగేసిందని, . రైతు భరోసాను ఆపేయాలని ఎన్నికల సంఘానికి ఆ పార్టీ నాయకులు లేఖ రాశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, మరికొన్ని గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయనగా బీజేపీ అడ్డుకుని అన్నదాతల నోటికాడి ముద్దను లాగేసిందని మంత్రి జూపల్లి ఒ ప్రకటనలో పేర్కొన్నారు.

పెట్టుబడి సాయంపై బీజేపీ సైంధవుడి పాత్రను పోషించి, పుట్టెడు ఆశలు పెట్టుకున్న రైతుల నోట్లో మట్టి కొట్టిందని తెలిపారు.

ఎన్నికల వేళ రైతన్నలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని, రైతులకు మేలు చేసే పార్టీ ఏదో, కీడు చేసే పార్టీ ఏదో గమనించాలని సూచించారు. రైతు భరోసాపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కుట్ర రాజకీయాలు చేశారని, రైతుల కష్టనష్టాలతో పట్టింపు లేకుండా రాజకీయ స్వలాభం కోసం నీచంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో తమకు ఏ పార్టీ




అండగా ఉంటుందో గుర్తెరిగి ముందుకు సాగాలని అన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా రైతుల కోణంలో ఆలోచించి రైతు భరోసా పంపిణీకి అనుమతిని పునరుద్ధరించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.



# అభ్యర్థిని చూసి ఓటేయండి -ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

- నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించా
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ద బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ:**
అభ్యర్థుల గురించి ప్రజలకు అంచనా ఉండాలని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే నాయకులను ఎన్నుకోవాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చనుమోలు ఫ్లై ఓవర్ సమీపంలోని రామరాజ్య నగర్ ప్రాంతంలో మంగళవారం పర్యటించారు. సాయి అమరావతి హైట్స్, అస్త్ర అపార్ట్ మెంట్స్, , శివదుర్గ ఎన్ క్లేవ్ వాసులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలను సూచనలను స్వీకరించారు. విజయవాడకు దూరంగా ఉన్న రామరాజ్య నగర్‌లో తాగునీరు కలుషితమవుతోందని, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని మౌలిక సదుపాయాలు కల్పిం చాలని సుజనాను స్థానికులు అభ్యర్థించారు. సుజనాకు అసోసియేషన్ పెద్దలు వారణాసి సూర్యప్రకాష్ ఉమాశంకర్ స్వాగతం పలికారు.

ప్రజాస్వామ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుధమని, పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై సరైన నిర్ణయం తీసుకోవాలని సుజనా కోరారు. మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. ప్రజలు ఓడిస్తారని తెలిసే పక్క నియోజకవర్గానికి వెల్లంపల్లిని బదిలీ చేశారని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వ్యక్తి కార్పొరేటర్ గా డివిజన్ అభివృద్ధి కోసం ఏం చేశారో ప్రజలకు కూడా అంచనా ఉండాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం చేసిన ఒక్క అభివృద్ధి పని కూడా తనకు కనిపించలేదన్నారు. ఏ మొహం పెట్టుకుని వైసీపీ నాయకులు ఓట్లు అభ్యర్థిస్తున్నారో అడగాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని నాయకులను ప్రజలందరూ నిలదీయాలన్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలని గత ఎన్నికల కంటే ఓటింగ్ పెరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించానని సుజనా వివరించారు. విద్య



వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, స్థానిక పెద్దలు జెమిని సుధాకర్, నందిరాజు, గాలి రాధాకృష్ణ చింతాడ రాము ,రమేష్, పవన్ స్థానిక మహిళలు, కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లోని రాజా మాణిక్యం ఎన్ క్లేవ్ ను కూడా సుజనా సందర్శించారు అపార్ట్ మెంట్ వాసులతో మాట్లాడి సమస్యలను సూచనలను విన్నారు. త్రాగునీరు కలుషితమవుతున్నాయని స్థానిక మహిళలు చెప్పగా సమస్యలను పరిష్కరిస్తానని సుజనా హామీ ఇచ్చారు.స్థానిక పెద్దలు ఈటే వంశీ ,చల్లా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 08, మే 2024





# కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వధ తప్పదు

- జగన్ రెడ్డి తిరుమల పవిత్రతను మంట గలిపారు
- టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి
- బాబాయిని గొడ్డలితో లేపేసిన పార్టీ, కోడికత్తి, గులక రాయి డ్రామాల పార్టీ రాష్ట్రానికి అవసరమా?
- తిరుపతి ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**తిరుపతి:** మే 13న జరగనున్న కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వద తప్పని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం నాడు తిరుపతిలో నిర్వహించిన ప్రజా గళం సభలో జనసేన అధినేత పవన్ తో కలిసి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయడు మాట్లాడుతూ...తిరుపతిలో దొంగలు పడ్డారు, ఆ దొంగల్ని ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలి.

నేను ఇక్కడే పుట్టా, ఇక్కడే పెరిగా ఇక్కడే చదువుకున్నా. మీ అందరి ఆశీస్సులతో దేశ వ్యాప్తంగా నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నా. తిరుపతిలో గల్లీ గల్లీ నాకు తెలుసు, ఇవన్నీ నేను తిరిగిన రోడ్లే. 23 క్లైమోర్ బాంబులు పెట్టి బ్లాస్ట్ చేస్తే..నాకు



వెంకటేశ్వరస్వామి పునర్జన్మిచ్చారు. ఎన్టీఆర్, చిరంజీవి ఇక్కడ నుంచే పోటీ చేశారు. సామాజిక న్యాయానికి ఎన్డీయే కూటమి కట్టుబడి బడి ఉంది. వైసీపీ ప్రభుత్వంలో మొన్నటి వరకు టీడీటీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఉంటే నేడు భూమణ కరుణాకర్ రెడ్డి. ఈవో ధర్మారెడ్డి, మున్సిపల్ మేయర్ పేరుకే వెనుకబడిన వర్గాలకు ఇచ్చారు, పెత్తనం అంతా డిప్యూటీ మేయర్‌దే.

## టీడీపీ హయాంలోనే తిరుపతి అభివృద్ధి

తిరుపతిలో గరుడ ఫ్లైవర్, చంద్రగిరి బైపాస్ నిర్మించా, తెలుగు గంగకు నీళ్లు తెచ్చాం. ఐఐటీ, ఐసర్ తెచ్చాం తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చేందుకు ప్రయత్నించా. తిరుపతిలో హీరో మోటార్స్ టీ.సీ.ఎల్, కార్బన్ , డిక్సన్ వంటి కంపెనీలు తెచ్చి ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చా. దుర్మార్గుడు జగన్ వచ్చి అమర్ రాజా కంపెనీని తరిమేశాడు. వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగాలొచ్చాయా? నేను అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతా. ఏడాదికి 4 లక్షల ఉద్యోగాల చొప్పున 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం.

## జగన్ తిరుమల పవిత్రతను దెబ్బతీశారు


తిరుమల పవిత్రతను కాపాడుకునే బాధ్యత మనపై ఉంది, తిరుమతి పవిత్ర దెబ్బతీసేవారిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. వైసీపీ పాలనలో 150కి పైగా దేవాలయాలపై దాడులు జరిగాయి. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ఎంక్వైరీ వేసి దేవాలయాలు కూల్చిన వారిని శిక్షిస్తాం. వార్షిక ఆదాయం రూ. 50 వేలుకు పైగా ఉన్న ఆలయాల్లో అర్చకులకు రూ. 15 వేలిస్తాం.

వార్షిక ఆదాయం రూ. 50 వేల కంటే తక్కువ ఉన్న దేవాలయాల్లో రూ. 5 నుంచి 10 వేలు ఇస్తాం. పురోహితులను, వంటబ్రాహ్మణులను కులవృత్తులుగా గుర్తిస్తాం. బ్రాహ్మణ కార్పోరేషన్, బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీని బలోపేతం చేస్తాం. వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్నా...తిరుపతి ఆలయం మొదలుకొని అన్ని దేవాలయాల్లో బ్రాహ్మణులను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమిస్తాం.

## కోడికత్తి, గులకరాయి డ్రామాల పార్టీ రాష్టానికి అవసరమా?

బీసీలకు 50 ఏళ్లకే ఫించన్ ఇస్తాం. బీసీల రూ. 1.50





లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఫించన్ రూ. 4 వేలకు పెంచి ఇంటి దగ్గరే అందిస్తాం. టీడీపీ మ్యానిఫెస్టో కళకళలాడుతుంటే వైసీపీ మ్యానిఫెస్టో ఎండిపోయింది. బాబాయిని గొడ్డలితో లేపేసిన పార్టీ, కోడికత్తి, గులక రాయి డ్రామాల పార్టీ రాష్ట్రానికి అవసరమా? రాష్ట్రంలో అభివృద్ధి లేదు ప్రభుత్వానికి ఆదాయం లేదు. రాష్ట్రంలో గంజాయి మాఫియా రెచ్చిపోతోంది. తిరుపతిలో సైతం గంజాయి దొరుకుతోంది.

వైసీపీకి పొరపాటున ఓటేస్తే మీ ఆస్తులు మీకు దక్కవు. ల్యాంట్ టైట్లింగ్ యాక్ట్ తో మీ భూములు దోచుకుంటారు. తిరుపతిని పవిత్ర కేంద్రంగా నిలిపే బాధ్యత మాది, తిరుపతి ఎంపీగా శివప్రసాద్, ఎమ్మెల్యేగా ఆరని శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యేగా పులివర్తి నానిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ వద తప్పదని చంద్రబాబు నాయుడు అన్నారు.



# ఓటమి భయంతో జగన్‌లో ఫ్రస్టేషన్

(మొదటిపేజీ తరువాయి..)

పెట్టుకున్న పొత్తు మంచిదా, చీకటి ఒప్పందం చేసుకోవడం మంచిదా? కేసుల కోసమే జగన్ ఒప్పందం చేసుకున్నావు... మేం రాష్ట్ర ప్రయోజనాల కోసం, అభివృద్ధితో పాటు సంక్షేమం కోసం పొత్తు పెట్టుకున్నాం.

## జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు

పెద్దిరెడ్డి రకం అయితే...ఇంకో రకం సైకో జగన్. జగన్ తీవ్రమైన ఫ్రస్టేషన్ లో ఉన్నాడు. ఒకసారి తండ్రిలేని బిడ్డను అన్నాడు...రెండో సారి ముద్దులు పెట్టి ముఖ్యమంత్రి అయ్యాడు. అధికారంలోకి వచ్చాక మద్యం ధరలు పెంచేశాడు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఆస్తి పన్నును ఇష్టానుసారంగా పెంచాడు. ఆఖరికి ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేశాడు ఈ చెత్త ముఖ్యమంత్రి జగన్. 2019లో కోడికత్తి డ్రామా ఆడాడు. ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నాడు. దెబ్బ తగులుతుంది కానీ రాయిమాత్రం కనబడదు. డ్రామాలతో ఎన్ని రోజులు, ఎంతమందిని మోసం చేస్తావు?

నార్సీ విధానం తీసుకుని హిట్లర్ లాగా అవ్వాలనుకుంటు న్నాడు. ఉత్తర కొరియాలో కిమ్ ఉన్నాడు..జగన్ కిమ్ కు బ్రదర్. కిమ్ కు ఎవరూ ఆనందంగా ఉండకూడదు...ఎవరి దగ్గరా డబ్బుండకూడదు. సంపదంతా అతని దగ్గరే ఉండాలి. జగన్ ఇప్పుడు క్లాస్ వార్ అంటున్నాడు.. క్లాస్ వార్ కాదు జగన్ ...ఇది క్యాష్ వార్. ప్రభుత్వ ఖజానాలో ఉండాల్సిన డబ్బంతా జగన్ దగ్గర, పెద్దిరెడ్డి దగ్గరే ఉంది. జూన్ 4 తర్వాత ఆ డబ్బంతా కక్కించి పేదలకు పంచుతా.

## పుంగనూరు ప్రజలకు నేడు స్వాతంత్ర్యం వచ్చింది

"ప్రజాగళం సభకు వచ్చిన ఈ జన ప్రభంజనంతో పుంగనూరు దద్దరిల్లింది. పుంగనూరు ప్రజలకు ఈ రోజే స్వాతంత్ర్యం వచ్చింది...రాబోయే రోజులు అన్నీ మంచిరోజులే. రాష్ట్రంలో, పుంగనూరులో గెలిచేది మనమే. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూస్థాపితం చేసే సరైన మొగుడు మన చల్లా బాబు. చల్లా బాబు ఓ బుల్లెట్ లాగా దూసుకెళతారు. రామచంద్రారెడ్డీ మిడిసిపడుతున్నావు. అసలు నీకు....కిరణ్ కుమార్ రెడ్డికి పోలిక ఉందా? నల్లారి కుటుంబానికి ఒక రాజకీయ చరిత్ర ఉంది. ఆయన తండ్రి రాజకీయ నాయకుడు. ఈ జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు ఉంటే...ఒకటి నేను, రెండో వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి." అని అన్నారు.

## పెద్దిరెడ్డి కొవ్వు కరిగిస్తా

పాపాల పెద్దిరెడ్డీ... నువ్వు మంత్రివి, నీ కొడుకు మిథున్ రెడ్డి ఎంపీ, నీ తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి తంబళ్లపల్లె ఎమ్మెల్యే. ప్రజలు, మేము నీకు బానిసలం అనుకుంటున్నావా? బాగా కొవ్వెక్కిపోయింది. పొగరుబోతు ఆంబోతుగా తయారయ్యాడు. ప్రజలే పెద్దిరెడ్డి కొమ్ములు విరచాలి. పెద్దిరెడ్డి రెడ్డి కుటుంబం రాజకీయ ఆధిపత్యానికి గండికొట్టడానికి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చారు. రాజంపేట ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి గెలవడం ఖాయం. దేశ ప్రదానిగా మళ్లీ మోదీ అవుతారు. పాపాల పెద్దిరెడ్డీ ఇక నీకు నిద్ర ఉండదు. ఎన్డీయే అంటే అభివృద్ధి... వైసీపీ అంటే అవినీతి అని సోమవారం నాడు మోదీ అన్నారు. అవినీతికి ఆద్యుడైన పాపాల పెద్దిరెడ్డి ఇక్కడే ఉన్నాడు.

## పాడి, మామిడి రైతులను దోచుకున్నారు

పెద్దిరెడ్డి కుటుంబానికి బానిసలుగా బతకడం కంటే తిరుగుబాటు చేసి భూస్థాపితం చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది. పెద్దిరెడ్డి మంత్రి... దోపిడీ కోసమే పెద్దిరెడ్డి మంత్రి అయ్యాడు. తన శివశక్తి డెయిరీకి పోటీగా మరో డైయిరీలను పుంగనూరుకు రానివ్వడం లేదు. పుంగనూరు ఏమైనా పెద్దిరెడ్డి కుటుంబం అబ్బ సొత్తా? రైతులు పండించే మామిడికాయల్లోనూ కమీషన్లు కొట్టేసిన దుర్మార్గుడు. ఆవులాపల్లి రిజర్వాయర్ కు అసలు అనుమతులు ఉన్నాయా? ఈ ప్రాజెక్టును కాంట్రాక్టుకు తీసుకుంది తన కంపెనీ పీఎల్ఆర్. రైతుల పొట్టగొట్టి వాళ్లను ఆ ఊరి నుంచి తరిమేయాలనుకుంటున్నాడు. మంత్రులు, ఎంపీలు, కాంట్రాక్టర్లు మైనింగ్ దోచేది, ఇసుక వ్యాపారం చేసేది, మద్యం వ్యాపారం నడిపేది వీళ్లే. ఏమీ మిగల్చకుండా మొత్తం ఊడ్చేశారు.

## పుంగనూరులో అలజడి లేని రోజు

నా సొంత నియోజకవర్గంలో కుప్పంలో గ్రానైట్ కొట్టేశారు. ఐదేళ్లలో రూ.30 వేల కోట్లు అవినీతి సొమ్ము సంపాదించాడు. విద్యుత్ శాఖా మంత్రిగానూ పెద్దిరెడ్డే ఉన్నాడు. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయా...లేదా.? విద్యుత్ చార్జీలు పెరగడానికి ఈ పెద్దిరెడ్డి, జగన్ రెడ్డే కారణం. పుంగనూరులో దాడులు, అలజడి లేని రోజంటూ లేదు. అక్రమ కేసులు పెట్టని రోజు లేదు, అరెస్ట్ జరగని రోజు లేదు. 600 మంది కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారు.

## ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడతా

పుంగనూరు నియోజకవర్గంలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు అన్యాయం జరగలేదు. ఇప్పుడు ఎంపీగా ఉన్నంత





వరకూ అన్యాయం జరగదు. పేదలకు న్యాయం చేయడంలో కిరణ్ కుమార్ రెడ్డి ముందుంటారు. కిరణ్ కుమార్ రెడ్డి అంటే నాకు గౌరవం. ఎస్సీల కోసం సబ్ ప్లాన్ తీసుకొచ్చి చట్టం చేసి అమలు చేశారు. సీఏఏ బ్రహ్మాండంగా ఉందని ఢిల్లీలో మిథున్ రెడ్డి అన్నాడు...రాష్ట్రంలో మాత్రం రాజకీయాలు చేస్తాడు.

టీడీపీ జనసేన ఎన్డీయేలో చేరాక ఏదో జరిగిపోతోందని కబుర్లు చెప్తున్నారు. మైనారిటీలకు, ముస్లింలకు న్యాయం చేసింది టీడీపీనే. ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు నేను కాపాడతా. ఉర్దూను రెండో అధికార భాష చేశాను, ఉర్దూ యూనివర్సిటీ తీసుకువచ్చాను. షాదీ ఖానాలు కట్టించాం, దుల్హన్ పథకం ఇచ్చాం, రంజాన్ తోఫా ఇచ్చాం, ఇమామ్ లు, మౌజన్ లకు, మసీదులకు ఆర్థికసాయం చేశాం.

## కేసుల కోసం జగన్ చీకటి ఒప్పందం

రాష్ట్రం కోసం మేం పొత్తు పెట్టుకుని ప్రజలకు వాస్తవాలు చెబుతున్నాం. కానీ నాడు జగన్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాడు. రాష్ట్రం కోసం పొత్తు మంచిదా, చీకటి ఒప్పందం మంచిదా? కేసుల కోసం జగన్ ఒప్పందం చేసుకున్నాడు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పొత్తు పెట్టుకున్నాం. పొత్తునకు చొరవ చూపింది పవన్ కల్యాణే. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కళ్యాణ్ చెప్పారు. నేను రాజమండ్రి జైల్లో ఉంటే నన్ను కలిసి పొత్తు ప్రకటించారు.

పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పనిచేసే వ్యక్తి. మిథున్ రెడ్డి పిఠాపురం వెళతాడంట. ఇంట్లో వేగలేవు కానీ... బయట మాత్రం ప్రగల్భాలు పలుకుతారు. ఇక్కడి జనసైనికులు గ్లాసుకు పదును పెట్టాలి. పుంగనూరులో జనసేన అభ్యర్థి లేకపోయినా పవన్ కల్యాణ్ స్ఫూర్తి మీలో ఉంది. జనసేన కార్యకర్తలు, జన సైనికులు, టీడీపీ కుటుంబ సభ్యులు, బీజేపీ నేతలు, కార్యకర్తలందరిదీ ఒకటే ఆలోచన...ఎన్డీయే అభ్యర్థులు విజయం సాధించాలి...పాపాల పెద్దిరెడ్డిని శాశ్వతంగా భూస్థాపితం చేయాలి. చల్లా బాబు చేతిలో పెద్దిరెడ్డి చిత్తుగా ఓడిపోబోతున్నాడు.

## కుప్పంతో సమానంగా పుంగనూరును అభివృద్ధి చేస్తా

పుంగనూరులో చల్లా బాబును గెలిపించండి...కుప్పంతో సమానంగా పుంగనూరును అభివృద్ధి చేస్తాం. నేను సీఎం అయ్యాక రాజముద్రతో రైతులకు పాస్‌పుస్తకం ఇస్తాను. పుంగనూరులో ఉర్దూ గురుకుల జూనియర్ కళాశాలను నిర్మిస్తాం. చింతపండు రైతులకు మద్దతు ధర దక్కేలా కృషి చేస్తాం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఎన్నికలు సజావుగా జరగాలి. భయపడొద్దు. ఎన్నికల కమిషన్ అన్ని గమనిస్తోంది. స్థానిక పోలీసులే కాదు, కేంద్ర బలగాలు కూడా ఉంటాయి. దౌర్జన్యాలకు పాల్పడేవారి మక్కెలు విరగ్గొట్టి మీకు ఓటేసే స్వేచ్ఛ ఇస్తారు. ఉద్యోగస్థులకు ఓటు బ్యాలెట్ వేయమని వైసీపీ నాయకులు రూ.5 వేలు ఇవ్వబోయారు. మీ పాపిష్టి డబ్బులు మాకొద్దని తిప్పి నేరుగా పోయి ఓటేసి మన దగ్గరకొచ్చి పది వేల రూపాయలిచ్చి గట్టిగా పని చేయండని, ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపమని చెప్పి ఉద్యోగస్థులందరూ సంఘీభావాన్ని తెలుపుతున్నారు.

ఎప్పుడూ లేని విధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. ఉద్యోగుల్లో ఇంత కసి ఉందని ఊహించలేదు. వారి కంటే ఎక్కువ కోపం ప్రజలకుంది. పాపాల పెద్దిరెడ్డికి మళ్లీ లైసెన్స్ ఇవ్వొద్దు. ఇక్కడే రాజకీయంగా భూస్థాపితం చేయాలి. మీ ప్రాణాలకు నా ప్రాణాలు అడ్డు పెట్టి మిమ్మల్ని కాపాడుకుంటాను." అని చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144